# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి   ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్   సంపుటి : 02   సంచిక : 172   బుధవారం 28 - 10 - 2026   వెల : 4/-   పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial







## బీసీ సంక్షేమ పథకాల అమలులో
# పారదర్శకత పెంచాలి

- బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష
- తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు
- డిసెంబర్ 9న కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ
- 38 బీసీ ఆత్మగౌరవ భవనాల పనులు వేగవంతం చేయాలి
- 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి
- అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 27 :** 38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. తెలంగాణలోని 327 గురుకులాల్లో 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు, ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలన్నారు. బీసీలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక కమిటీని నియమించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆధునిక ధోబీఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. - మిగతా 2 లో

## కేటీఆర్, హరీశ్ రావు
# భ్రమల్లో ఉన్నారు



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్ ధీమా
- ఆలోచన లేకుండా అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని ముంచారని ఆరోపణ

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 27 :** బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ - మిగతా 2 లో



## రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వమే కృత్రిమ కరవు సృష్టిస్తోందని కేటీఆర్ ఆరోపణ
- గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని విమర్శ
- మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్య

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 27 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో - మిగతా 2 లో

# కొత్తగా రూ.1,000 నోటు వస్తోందా

- వైరల్ వార్తలపై కేంద్రం కీలక ప్రకటన
- కొత్త రూ.1,000 నోటుపై వైరల్ ప్రచారాన్ని ఖండించిన పీఐబీ
- నోటు విడుదలపై ఎలాంటి ప్రకటన చేయని ఆర్బీఐ
- పసుపు రంగు నోటు చిత్రాలతో సోషల్ మీడియాలో ప్రచారం
- అధికారిక సమాచారం లేకుండా పోస్టులను షేర్ చేయవద్దని సూచన
- ప్రస్తుతం చెలామణిలో రూ.10 నుంచి రూ.500 వరకు నోట్లు
- 2016లో పాత రూ.1,000 నోటు చెల్లుబాటు రద్దు



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 27 :** దేశంలో కొత్తగా రూ.1,000 నోటు విడుదల కానుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఈ వార్తల్లో నిజం లేదని, అవన్నీ నకిలీ ప్రచారాలని స్పష్టం చేసింది. కొత్త రూ.1,000 - మిగతా 2 లో

## జీరాంజీలో కూలీలకు
# నిరంతర ఉపాధి



- ఎల్‌నినోతో వ్యవసాయం ఆధారిత పనులు తగ్గిపోయాయి
- జీరాంజీ ద్వారా 125 రోజులు పని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 27 :** ఇది వరకు వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండుతుండేవి. రైతు కూలీలకు కూడా ఉపాధి లభించేది. కానీ ప్రస్తుతం ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం నెలకొంది. ఫలితంగా రైతులు కూడా తక్కువ విస్తీర్ణంలోనే పంటలు వేశారు. కొంచెం పంట కూడా చేతికొస్తుందన్న గ్యారెంటీ లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ ఆధారిత పనులు తగ్గిపోయాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రానున్న ఎనిమిది నెలలపాటు పెద్ద ఎత్తు కూలి పనులు కల్పించాలని నిర్ణయించారు.వీబీ జీ రాంజీ - మిగతా 2 లో

## 15 ఏళ్లలో 38 మందిని చంపి తిన్న నరహంతకుడు

- ఉగాండాలో సీరియల్ కిల్లర్ అరెస్ట్!
- నిందితుడిని ముజురిజి మోసెస్‌గా గుర్తించిన భద్రతా దళాలు
- బహిరంగంగా విచారించి ఉరి తీస్తామని ప్రకటించిన ఆర్మీ చీఫ్
- నిందితుడిని గతంలోనూ పట్టుకున్నా తప్పించుకున్నట్లు వెల్లడి



2 లో..

# జర్నలిజానికి డేటా చట్టం ముప్పు

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంస్థలు
- జర్నలిజానికి మినహాయింపులు లేకపోవడంపై తీవ్ర ఆందోళన
- దర్యాప్తు జర్నలిజానికి, సోర్సుల గోప్యతకు ప్రమాదమని పిటిషన్‌లో వాదన
- పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు



2 లో..

## స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం
# ఇక ట్రిపుల్ ఇంజన్ సర్కార్



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- స్థానిక ఎన్నికల సీట్లపై సార్వత్రిక ఎన్నికల కన్నా ఎక్కువ కసరత్తు చేశామన్న సీఎం
- స్థానికాల్లోనూ గెలిచి ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి చేస్తామని వెల్లడి
- గొడ్డలి పార్టీ తమ సహనాన్ని పరీక్షిస్తోందన్న చంద్రబాబు
- కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీల కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపు

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 27 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పూర్తిస్థాయిలో కసరత్తు చేసిందని, ఈ ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు జరిగిన ఎన్డీఏ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై తాను, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని తెలిపారు. - మిగతా 2 లో



## పులివెందులలో ఉంటా..
# భయపడొద్దు

- వైసీపీ అధినేత జగన్
- ఈ రెండేళ్లు ఓపిక పడితే వచ్చేది జగన్ 2.0 అన్న జగన్
- అన్యాయం చేసిన అధికారులను వడ్డీతో సహా చెల్లించేలా చేస్తామని హెచ్చరిక
- పులివెందులలో కార్యకర్తలపై చేయి వేస్తే తనపై వేసినట్లేనని స్పష్టీకరణ

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 27 :** "ఈ రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది జగన్ 2.0" అని పార్టీ శ్రేణులకు వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, - మిగతా 2 లో

## 'అర్నబ్' తుపాన్‌పై
# ప్రభుత్వం అప్రమత్తం

- అధికారులకు మంత్రులు కీలక ఆదేశాలు జారీ
- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్' ముప్పు ముంచుకొస్తోంది
- ఈ నేపథ్యంలో వివిధ శాఖల మంత్రులు సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు
- బంగాళాఖాతంలో 'అర్నబ్' తుపాను అతి తీవ్రంగా మార్పు
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇప్పటికే మొదలైన భారీ వర్షాలు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 27 :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్' ముప్పు ముంచుకొస్తోంది. గత 6 గంటలుగా గంటకు 20 కి.మీ వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా ముందుకు కదులుతోందని వాతావరణశాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తమైంది. వివిధ శాఖల మంత్రులు సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు 6 వేల మంది సిబ్బందిని సిద్ధం చేసినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను తీవ్రత అధికంగా ఉండే జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎండీలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. త్వరితగతిన - మిగతా 2 లో

# సంపాదకీయం

## స్థలకాల సందిగ్ధంలో...

స్థలకాలాలను మనిషి శాసిస్తాడా లేక స్థలకాలాలే మనిషిని శాసిస్తాయా అని అడిగితే ఠక్కున సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే, సాధారణంగా ఆ అనుశాసనం భార్యా భర్తల సంబంధంలా పరస్పరమవుతుంది; మనిషి స్థలకాలాలను శాసిస్తున్నట్టు కనిపి స్తూనే, స్థలకాలాల శాసనానికి లొంగిపోతూ ఉంటాడు. ఈ క్షణాన ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలలో అదే జరుగుతోంది. ఇంటర్నెట్ వంటి అత్యాధునిక సాంకేతిక సంపత్తి అందుబాటులోకి వచ్చి స్థలకాలాలతో మనిషి సంబంధంలో అనూహ్యమైన వేగమూ, అనేకమైన మార్పులూ తెచ్చి అతణ్ణి అరచేతి బొమ్మలా ఆడిస్తోంది. తను కనిపెట్టిన సాంకేతికత చేతిలో ఒక్కోసారి తనే చిత్తవుతూ మనిషి కళ్ళు తేలేయవలసివస్తోంది. ఎంతమంది గమనించారో కానీ, ఈ అత్యాధునిక సాంకేతికత పుణ్యమా అని కవి, రచయితలతో సహా ఏదో ఒక రచనారంగానికి చెందిన బుద్ధిజీవులందరూ ఈరోజున స్థలకాలసంబంధమైన ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక రచన ఆక్రమించుకునే జాగాను ఇక్కడ స్థలమనుకుంటే, ఆ రచన పాఠకులు, లేదా శ్రోతలముందుకు రావడానికి పట్టే సమయాన్ని కాలమనుకుందాం. లిపీ, లేఖనం అభివృద్ధి చెందని మౌఖిక సంప్ర దాయపు రోజుల్లో కవీ లేదా కథకుడూ-- శ్రోతలూ ఎదురెదురుగా ఉండేవారు కనుక స్థల కాలసంబంధమైన అంతరాలు ఉండేవికావు. లేఖన సంప్రదాయం వచ్చి, తాళపత్రాల దశను కూడా దాటి కాగితం మీద రాయడమూ, ముద్రించడమూ, ఆపైన పత్రికలూ వచ్చాక కాగితం మీద ఆ రచన ఆక్రమించుకునే నిడివి రూపంలో స్థలమూ, పాఠకులకది చేరే వ్యవధి రూపంలో కాలమూ ప్రముఖంగా అడుగుపెట్టాయి. ఇలాంటి లేఖనసంప్రదాయం తాళపత్రాలతో మొదలుపెట్టి, వందల సంవత్సరాల పాటు కొనసాగిన తర్వాత మళ్ళీ మనం స్థలకాల అంతరాలకు అవకాశం లేని వెనకటి మౌఖిక సంప్రదాయపు రోజులకు చేరుకున్నాం! ఎలాగంటే, ఆ సంప్రదాయంలో కవులూ, కథకులూ తమ రచనను శ్రోతలకు తక్షణమే అందించినట్టుగా ఈరోజున ఇంట ర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాల్లో రచయితలు తమ రచనలను పాఠకులకు తక్షణమే అందించగలుగుతున్నారు; దానికి తోడు, లేఖన, ముద్రణానుభవాలకుభిన్నంగా ఈ మాధ్యమాల్లో స్థలపరిమితులు కూడా పూర్తిగా మాయమవుతున్నాయి. ఈవిధంగా రచనాకాలచక్రం చిత్రంగా తిరిగి బయలు దేరినచోటికే వచ్చింది! మారిన ఈ పరిస్థితికి అనుగుణంగా తాము మారి, తమ రచనలను ఎలా మలచు కోవాలన్నదే ఈ రోజున ఎంతోమంది రచయితలు అప్రకటితంగా ఎదుర్కొంటున్న సమస్య. ఉదాహరణకే చూడండి, ఆయా రచనాప్రక్రియల్లో చేయి తిరిగినవారిలో అనేకులు నిన్నటివరకూ దిన, వార, మాస పత్రికలు నిర్దేశించిన స్థలకాలపరిమితులకూ, ప్రమాణాలకూ లోబడి రాయడానికి అలవాటుపడినవాళ్ళు; అలాగే తమ రచన పాఠకు లకు చేరేందుకు పట్టే వ్యవధికీ మానసికంగా సిద్ధమై ఉండేవారు. నేరుగా పుస్తకరూపంలో తమ రచనల్ని ముద్రించుకునేవారూ దాదాపు ఈ కోవలోకే వస్తారు. కానీ ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వ్యాప్తితో స్థలకాలపరిమితులే కాక, ప్రమాణాలను నిర్దేశించుకుని పరిష్కరణ బాధ్యత వహించే సంపాదకవర్గం కూడా మటుమాయమై ప్రతి రచయితా, కవీ, కథకుడూ తన 'గోడ'కు తనే యజమానిగా, సంపాదకుడిగా అదనపు బాధ్యతలను మోయవలసివస్తోంది. రచన చేయడానికే తప్ప పాఠకులకు దానిని చేర్చడానికి పట్టే వ్యవధి క్షణాలకు కుదించుకుపోవడం ఒక సానుకూల పరిణామనుకున్నా, స్థలపరి మితులు మాయమైపోయిన స్థితిలో పాఠకుల సహనమే కొలమానంగా పరిమితులను నిర్ణయించుకోవలసిన బాధ్యతా రచనాకారులపైనే పడుతోంది. అంతేకాదు, పత్రికలవంటి మాధ్యమాలు నిర్దేశించిన చట్రంనుంచి రచనలు తప్పుకుని వస్తురూపాలూ, అభివ్యక్తుల పరంగా కొత్తరూపాలు ధరించడమూ జరుగుతోంది. ఆపైన సామాజిక మాధ్యమాలు నిపుణరచయితలతో ప్రారంభించి, అరకొరగా అక్షరజ్ఞానం ఉన్నవారి వరకూ అందరికీ అందుబాటులోకి రావడంతో తమ స్థాయినీ, ప్రత్యేకతనూ నిలుపు కోవడం చేయి తిరిగిన రచనాకారులకు సవాలుగా మారుతోంది. స్థల, కాలనిర్బంధాలకు అతీతంగా తమవైన అద్భుత సృజనశక్తులను చాటుకుంటూ మహాకవులుగా, కథకులుగా, నవలాకారులుగా చిరకీర్తినందుకున్న చరిత్రా అనేకమంది సాహిత్యకారులకుంది కనుక, ఇప్పుడూ అదే జరగడం తథ్యమే కానీ, దానికి ఎంత వ్యవధి పడుతుందన్నదే ప్రశ్న!

## స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం

**మొదటిపేజీ తరువాయి -** సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇంతగా శ్రమించలేదని, ఎంపీటీసీ స్థాయి వరకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించామని వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "మా ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్లు సొంత కుటుంబంలోనే సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. వారి ఆలోచన ప్యాలెస్ కోసం అయితే, మా ఆలోచన, తపన పేద ప్రజల కోసం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నేరాలు, ఘోరాలు చేసే పార్టీ సృష్టించే అడ్డంకులను దాటుకుని ముందుకు వెళతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమిగా ముందుకెళుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. "కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంతో డబుల్ ఇంజన్ సర్కార్‌గా ఉన్నాం. ఇప్పుడు స్థానిక సంస్థల్లోనూ కూటమిని గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ఎన్నికల్లో కూటమికి మద్దతు పలికి ఒక ట్రెండ్ సెట్ చేయాలని ప్రజలను కోరుతున్నాను" అని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి బీ-ఫాం పొందిన అభ్యర్థుల గెలుపుకోసమే అందరూ పనిచేయాలని ఆయన నేతలకు, కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించవద్దని సూచించారు. కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల్లో సీట్లు పొందలేని నేతలకు భవిష్యత్తులో తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయాన్ని ఖాయం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## జీరాంజీలో కూలీలకు నిరంతర ఉపాధి

**మొదటిపేజీ తరువాయి -** పథకంలో భాగంగా 8.83 లక్షల అభివృద్ధి పనుల ద్వారా ఉపాధి కల్పించనున్నారు. దీంతో రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. దీనికోసం ఈ నెల 2న ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించింది. 12,760 గ్రామ పంచాయతీల్లో దీనికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆ శాఖ అధికారులు సూచించారు. 31 జిల్లాల కలెక్టర్లు సమర్పించిన 8,83,845 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీ రాంజీ పథకం కింద మొత్తం రూ.6,375.52 కోట్ల విలువైన పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో కేంద్రం తన వాటాగా 60 శాతం అంటే రూ.3,825.31 కోట్లు కేటాయిస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూ.2,550.21 కోట్లను సమకూర్చనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరాయంగా ఉపాధి కల్పించాలని భావిస్తోంది. ఆయా గ్రామాల్లో చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ సమీక్షించి ఆమోదం తెలిపింది. ఈ పనుల్లో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆమోదం పొందిన పనుల సంఖ్యాపరంగా చూస్తే నల్గొండ జిల్లా 80,496 పనులతో మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఖమ్మం -79,586, ఆదిలాబాద్ - 57,001, వికారాబాద్ - 56,898 జిల్లాలు ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో అత్యల్పంగా 8,464 పనులు మంజూరయ్యాయి. వచ్చే నెల 1వ తేదీ నుంచి ఈ పనులను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రతి గ్రామంలో గుర్తించిన కూలీలకు, నవంబర్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది జూన్ వరకు మొత్తం 125 రోజుల పని దినాలను కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది



**మొదటిపేజీ తరువాయి -** విమర్శలు గుప్పించారు. గోదావరిలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఎత్తిపోయకుండా ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రంలో కరవు పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులను వరి వేయవద్దని చెప్పడాన్ని తప్పుబట్టారు. "రాష్ట్రం ప్రస్తుతం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది" అని కేటీఆర్ మండిపడ్డారు. రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, రాష్ట్రంలో కరవు ఉంటే ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులకు టెండర్లు పిలుస్తోందని ఎద్దేవా చేశారు. మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలు ఓపిక పట్టాలని కోరారు. అయితే కేటీఆర్ ఆరోపణలను కాంగ్రెస్ నేతలు ఖండించారు. కేటీఆర్ వి దొంగ కన్నీళ్లని, గోదావరి జలాలను వృథా చేయడం లేదని, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద నీటిమట్టం తక్కువగా ఉన్నందున పంపులను నడపడం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు.

# 'అర్నబ్' తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి -** విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు 6 వేలమంది సిబ్బందిని నియమించారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే తక్షణమే 1912కి సమాచారం అందించాలని సూచించారు. ఒకేసారి 30 వేలకు పైగా కాల్స్ తీసుకునేలా కాల్ సెంటర్లను అధికారులు సిద్ధం చేశారు. 24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు: అర్నబ్ తుపాను ధాటికి ఒక్క ప్రాణం కూడా పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నా యుడు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, వరద ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మూడు జిల్లాల్లో 24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న, పత్తి, అపరాల పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కల్లాల్లోని ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరచాలని స్పష్టం చేశారు. అరటి, బొప్పాయి, కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చూడాలని సూచించారు. పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి పశు గ్రాసం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు అత్యవసర సహాయక పరికరాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తుపాను తగ్గిన వెంటనే గ్రామాలవారీగా పంట, ఆస్తి నష్టాలను అంచనా వేసి రైతులకు అండగా నిలవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ వైర్లు, స్తంభాల వద్దకు ప్రజలు వెళ్లవద్దని హెచ్చరించారు. బీచ్‌లు, కొండ ప్రాంతాలు, ఇతర పర్యాటక ప్రాంతాల సందర్శనను వాయిదా వేసుకోవాలని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోందని తెలిపారు. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తుపానుపై ఏఐ వీడియోలు, నకిలీ వార్తలతో భయాం దోళనలు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు అధికారిక సమాచారాన్నే నమ్మాలని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు: తుపాను దృష్ట్యా ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బుడమేరు, ఏలేరు రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బుడమేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బుడమేరు రక్షణపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టారో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తుపాను వేళ బీసీ విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో బీసీ సంక్షేమ, గురుకులాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బలహీనమైన భవనాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వేడి చేసి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు స్వల్ప అస్వస్థత కలిగినా వెంటనే ఆసుపత్రులకు తరలించాలని, హాస్టళ్లు, గురుకులాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్నబ్ తుపానును ఎదుర్కొనేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తుపాను ముప్పు దృష్ట్యా ఉద్యోగులు, అధికారుల సెలవులు రద్దు చేశామని, ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అవసరమైన నిధులతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని, ప్రభుత్వం, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా రెవెన్యూ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## పులివెందులలో ఉంటా.. భయపడొద్దు

**మొదటిపేజీ తరువాయి -** కార్యకర్తలతో సమావేశమైన ఆయన... అధికార కూటమిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పులివెందుల నుంచి మొదలయ్యే ధ్వని రాష్ట్రమంతా వినిపించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని తుడిచిపెట్టేస్తామని ధీమా వ్యక్తం చేశారు. "మా టైమ్ వచ్చినప్పుడు, చట్టాన్ని అతిక్రమించి అన్యాయం చేసిన ఏ అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారు సర్వీసులో ఉన్నా, ఒకవేళ రిటైర్ అయిపోయినా సరే.. ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి చర్యలు తీసుకుంటాం. వడ్డీతో సహా చెల్లించేలా చేస్తాం" అని తీవ్రంగా హెచ్చరించారు. పులివెందులలో తమ కార్యకర్తలపై చేయి వేస్తే, తనపై చేయి వేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. "మన హక్కులు మనమే కాపాడుకోవాలి. తిరగబడండి" అని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అధికార కూటమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. "ఎన్నికల్లో 50 శాతం సీట్లలో పోటీ చేస్తున్నది మా అక్కచెల్లెమ్మలే. వారి నామినేషన్లను నడిరోడ్డుపై అడ్డుకుంటున్నారు. అక్కచెల్లెమ్మల చీరలు చించి దాడులు చేశారు. ఇలా చేయడానికి మీకు సిగ్గుందా? వైసీపీ హయాంలోనే మహిళలకు నిజమైన న్యాయం జరిగింది. ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న పనులకు ఆయనే సిగ్గుతో తలదించుకోవాలి" అని మండిపడ్డారు. నామినేషన్ల ప్రక్రియలో అడుగడుగునా అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "కూటమి నేతలే 17 మున్సిపాలిటీలు ఏకగ్రీవమని ప్రకటించుకున్నారు. నా సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే కేవలం 20 వార్డుల్లో నామినేషన్లు వేయగలిగాం. 7 జడ్పీటీసీ స్థానాలకు గాను 4 చోట్ల మాత్రమే పోటీ జరుగుతోంది. స్క్రూటినీ పేరిట 2 మండలాల్లో మా నామినేషన్లను అన్యాయంగా తిరస్కరించారు" అని దుయ్యబట్టారు. కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, వారికి తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున తాను స్వయంగా పులివెందులలోనే ఉంటానని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని... మీ అన్న మీకు తోడుగా ఉంటాడని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## కొత్తగా రూ.1,000 నోటు వస్తోందా?

**మొదటిపేజీ తరువాయి -** నోటు విడుదలపై 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్‌బీఐ) ఎలాంటి ప్రకటన చేయలేదని వెల్లడించింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో పసుపు రంగులో ఉన్నట్లు కనిపించే రూ.1,000 నోటు చిత్రాలు వైరల్ అయ్యాయి. కొత్త నోటును ఇప్పటికే విడుదల చేశారని, మరికొందరు నిర్దిష్ట తేదీన అందుబాటులోకి రానుందని ప్రచారం చేశారు. దీంతో కొత్త నోటు వస్తుందా? అంటూ నెటిజన్లలో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది. కొత్త రూ.1,000 నోటు విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా తప్పని పేర్కొంది. ఇలాంటి వార్తలను నమ్మే ముందు అధికారిక సమాచారాన్ని పరిశీలించాలని, నిర్ధారణ కాని పోస్టులను ఇతరులకు షేర్ చేయవద్దని ప్రజలకు సూచించింది. ప్రస్తుతం దేశంలో ఆర్‌బీఐ మహాత్మా గాంధీ (న్యూ) సిరీస్‌లో రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2016 నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దును ప్రకటించినప్పుడు అప్పటివరకు చెలామణిలో ఉన్న పాత రూ.500, రూ.1,000 నోట్లు చట్టబద్ధమైన చెల్లింపుల హోదాను కోల్పోయాయి. అనంతరం కొత్త డిజైన్‌తో రూ.500 నోటును ప్రవేశపెట్టారు. అయితే, రూ.1,000 నోటును తిరిగి చెలామణిలోకి తీసుకురాలేదు. దాని స్థానంలో ప్రవేశపెట్టిన రూ.2,000 నోటును కూడా ఆర్‌బీఐ 2023 మేలో చెలామణి నుంచి ఉపసంహరించుకునే ప్రక్రియను ప్రకటించింది. కాబట్టి కొత్త రూ.1,000 నోటుపై అధికారిక ప్రకటన వచ్చిందంటూ ప్రచారం చేసే పోస్టులను ప్రజలు నమ్మవద్దని అధికారులు సూచిస్తున్నారు.

## 15 ఏళ్లలో 38 మందిని చంపి తిన్న నరహంతకుడు

**మొదటిపేజీ తరువాయి -** ఉగాండా దేశాన్ని తీవ్ర భయాందోళనలకు గురిచేసిన ఓ నరమాంస భక్షకుడిని, సీరియల్ కిల్లర్‌ను భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. గత 15 ఏళ్లలో ఏకంగా 38 మందిని అత్యంత కిరాతకంగా చంపి, వారి మాంసాన్ని తిన్నాడనే భయంకరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యక్తిని ముజురిజి మోసెస్ అని గుర్తించారు. మసాకా, ఇబందా, కాజో జిల్లాల్లో 2010 నుంచి 2025 మధ్య కాలంలో ఈ ఘాతుకాలకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ అరెస్ట్‌ను ఉగాండా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, జనరల్ ముహూజి కైనెరుగబా సోమవారం సాయంత్రం 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. "దుర్మార్గుడైన ముజురిజి మోసెస్‌ను మన భద్రతా దళాలు అరెస్ట్ చేశాయని పౌరులకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఉగాండా చరిత్రలోనే అత్యంత కిరాతకమైన సీరియల్ కిల్లర్, నరమాంస భక్షకుడు ఇతను. 2010 నుంచి 2025 మధ్య 38 మందిని చంపి తిన్నాడు. ఇతడిని బహిరంగంగా విచారించి, కచ్చితంగా ఉరి తీస్తాం" అని జనరల్ కైనెరుగబా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. స్థానిక అధికారుల ప్రకారం.. మోసెస్ అత్యంత క్రూరంగా నేరాలకు పాల్పడేవాడు. కుటుంబాలకు కుటుంబాలనే లక్ష్యంగా చేసుకుని, అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి కత్తితో అందరినీ నరికి చంపేవాడని ఆరోపణలున్నాయి. మెట్రో నివేదిక ప్రకారం, పాస్టర్ స్టీవెన్ ముగాంబే ఇంట్లోకి తన అనుచరులతో కలిసి చొరబడిన మోసెస్, ఇంట్లో ఉన్న వారందరినీ కిరాతకంగా హతమార్చాడు. మరికొన్ని సందర్భాల్లో, ప్రేమ, సంబంధాల పేరుతో అమాయకులను ఆకర్షించి, వారిని చంపేవాడని దర్యాప్తులో తేలింది. ఆశ్చర్యకరంగా మోసెస్‌ను గతంలో చాలాసార్లు పట్టుకున్నప్పటికీ, వివాదాస్పద పరిస్థితుల్లో అతను తప్పించుకోవడం లేదా విడుదల కావడం జరిగిందని తెలుస్తోంది. తాజాగా అరెస్ట్ చేసిన తర్వాత, నిందితుడి నివాసం నుంచి అధికారులు కీలక భౌతిక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో నమోదైన పాత మిస్సింగ్ కేసులు, హత్య కేసులతో మోసెస్ నేరాలకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. అయితే, మోసెస్‌పై ఉన్న ఆరోపణలు చట్టపరమైన విచారణలో నిరూపితం కావాల్సి ఉంది. ఈ అరెస్ట్‌తో దశాబ్దానికి పైగా కొనసాగుతున్న హత్యల వెనుక ఉన్న మిస్టరీ వీడుతుందని అధికారులు భావిస్తున్నారు. దర్యాప్తునకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి -**

గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిజానికి డేటా చట్టం ముప్పు

**మొదటిపేజీ తరువాయి -**

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం, 2023లోని కీలక నిబంధనలు జర్నలిజం మనుగడకే ప్రమాదకరంగా మారాయంటూ దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జర్నలిజానికి ప్రత్యేక మినహాయింపులు ఇవ్వకపోవడం వల్ల దర్యాప్తు కథనాలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, ప్రచురితమైన వార్తలను తొలగించాల్సి వస్తుందని, రహస్య సోర్సుల వివరాలు బయటపెట్టాల్సి వస్తుందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని 21 ప్రముఖ మీడియా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండా చట్టంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. పౌరుల హక్కులు, మీడియా హక్కుల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని సీజేఐ సూర్యకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేస్తూ, ఈ అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఐఎఫ్‌ఎ తరఫున సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ, ఈ చట్టం "ముందస్తు సెన్సార్‌షిప్" విధించేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక వార్తా కథనం రాయాలంటే, అందులోని వ్యక్తుల అనుమతి కోసం ఎదురుచూడాల్సి వస్తే, ఇక వార్త అనే భావనకే అర్థం ఉండదు. ఈ చట్టం వల్ల న్యూస్ రూమ్‌లు మూతపడతాయి" అని ఆమె కోర్టుకు వివరించారు. గతంలో తీసుకొచ్చిన డేటా పరిరక్షణ చట్టాల ముసాయిదాలలో జర్నలిజానికి మినహాయింపులు ఉండేవని, కానీ తుది చట్టంలో వాటిని తొలగించారని ఆమె గుర్తు చేశారు. చట్టంలోని సెక్షన్ 7, 17(2), 18, 19, 27, 29, 36, 37, 44(3)లతో పాటు, డీపీడీపీ రూల్స్, 2025లోని 16, 17, 23 నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19(1)లకు విరుద్ధంగా ఉన్నాయని, వాటిని రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ నిబంధనల ప్రకారం, ప్రచురితమైన కథనాలపై వ్యక్తులు అభ్యంతరం తెలిపితే, వారి డేటాను తొలగించాల్సి వస్తుంది. ఇది చారిత్రక రికార్డులను సైతం మార్చే ప్రమాదం ఉందని వారు వాదించారు. అలాగే, సెక్షన్ 36 ప్రకారం, ప్రభుత్వం ఎలాంటి జ్యుడీషియల్ పర్యవేక్షణ లేకుండా మీడియా సంస్థల నుంచి సమాచారం కోరవచ్చని, ఇది రహస్య సోర్సుల గోప్యతకు భంగం కలిగిస్తుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.250 కోట్ల వరకు జరిమానా విధించడం చిన్న, ప్రాంతీయ మీడియా సంస్థల మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని తెలిపారు. ఇదే చట్టంలోని సెక్షన్ 44(3) ద్వారా సమాచార హక్కు చట్టం, 2005లోని సెక్షన్ 8(1)ని సవరించడాన్ని కూడా పిటిషనర్లు సవాల్ చేశారు. ఈ సవరణ వల్ల, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కూడా వ్యక్తిగత సమాచారాన్ని పొందడం కష్టతరం అవుతుందని, ఇది పారదర్శకతకు గొడ్డలిపెట్టు అని వాదించారు. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టానికి సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం 2025లో నోటిఫై చేసింది. 2027 మే నుంచి పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది. జర్నలిజానికి మినహాయింపులు కోరుతూ ఐఎఫ్‌ఎ ఇప్పటికే కేంద్ర సమాచార, ప్రసార, ఐటీ మంత్రిత్వ శాఖలతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈయూ, యూకే, సింగపూర్ వంటి దేశాల్లోని డేటా చట్టాల్లో జర్నలిజానికి స్పష్టమైన మినహాయింపులు ఉన్నాయని పిటిషనర్లు గుర్తుచేశారు. కేంద్రం ఇచ్చే సమాధానం తర్వాత ఈ కేసు విచారణ కీలక దశకు చేరుకోనుంది.

# "ఫ్రీ బస్సు ఎక్కి భార్య వెళ్లిపోయింది"

**పథకం రద్దు చేయాలంటూ ఎమ్మెల్యేకు వ్యక్తి వినతి!**

**కరీంనగర్ జిల్లా రేగులపల్లిలో ఘటన**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు సమస్యను వివరించిన కనకయ్య అనే వ్యక్తి**

**తనతో గొడవ తర్వాత ఆమె ఫ్రీ బస్సు ఎక్కి వెళ్లిపోయిందని ఆవేదన**

**రెండు మూడు రోజులుగా వెతుకుతున్నా ఆచూకీ తెలియలేదని వెల్లడి**





భార్య కోసం వెతకడానికి రూ.2-3 వేలు ఖర్చు చేశానన్న వ్యక్తి

తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకంపై ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తన భార్య ఫ్రీ బస్సు ఎక్కి వెళ్లిపోయిందని, ఆమె ఆచూకీ తెలియడం లేదని ఎమ్మెల్యే ఎదుట అతడు ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా తన భార్య కనిపించకుండా పోవడానికి ఉచిత బస్సు పథకమే కారణమంటూ దాన్ని రద్దు చేయాలని కోరాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండలం రేగులపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో జరిగిన ఓ సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి కనకయ్య అనే వ్యక్తి తన కుటుంబ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాడు. తన భార్యతో గొడవ జరగడంతో ఆమెను మందలించానని, దీంతో ఆమె ఉచిత బస్సు ఎక్కి వెళ్లిపోయిందని కనకయ్య తెలిపాడు. రెండు మూడు రోజులుగా వెతుకుతున్నా ఆమె ఆచూకీ లభించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆమె కోసం వెతకడానికి ఇప్పటికే రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఖర్చు చేయాల్సి వచ్చిందని చెప్పాడు. తన భార్య కనిపించకుండా పోవడానికి ఉచిత బస్సు పథకమే కారణమని భావిస్తున్నట్లు కనకయ్య ఎమ్మెల్యేకు తెలిపాడు. అందుకే ఆ పథకాన్ని రద్దు చేయాలని కోరాడు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.. మహిళ ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉచిత బస్సు పథకం వల్ల రాష్ట్రంలో ఎంతోమంది మహిళలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
బుధవారం 28 - 10 - 2026

# మార్నింగ్ వాకర్స్ తో మాటామంతి

**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తక్కినపల్లి రవీందర్**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం, ఉదయం మార్నింగ్ వాకర్స్ నీ కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తక్కినపల్లి రవీందర్,ఉప్పల వెంకటర మణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ లో భాగంగా 2023 అక్టోబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్క పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును ఎన్రోల్మెంట్,చేపించుకోవాల్సిందిగా కోరారు.అలాగే అశ్వారావుపేటలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వం జరిగిన అభివృద్ధిని వారికి తెలియపరిచారు.అలాగే రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బి ఆర్ ఎస్, పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి తమ మద్దతును ఇవ్వాలని కోరారు.2028 లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మన కేసీఆర్ సారథ్యంలో అశ్వారావుపేట నీ మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు అశ్వారావుపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ జూపల్లి.రమణ రావు,మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక.ప్రసాద్, మండల నాయకులు మందపాటి.మోహన్ రెడ్డి, రావు.జోగేశ్వరరావు,కలపాల. సురేష్,మాజీ సర్పంచ్ సాధు.జ్యోత్స్నభాయ్, ఉస్మాన్,రెహ్మాన్ ఉస్మాన్,బన్ను,తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

**ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** మణుగూరు మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గం, ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కొమురం భీమ్ త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం ప్రతిపత్తి కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.జల్--జంగల్--జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల సాధన కోసం ఆయన సాగించిన పోరాటం తరతరాలకు,స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆదివాసీ సమాజ అభ్యున్నతి, గిరిజనుల హక్కుల పరిరక్షణ, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయడమే కొమురం భీమ్కు మనం అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి,చేయాలని,పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని కొమురం భీమ్కు ఘన నివాళులర్పించారు.

## ఆన్లైన్ బెట్టింగ్కు బలైన మరో ప్రాణం బెట్టింగ్ అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**భువన గిరి అక్టోబర్ 27 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఆన్లైన్ బెట్టింగ్కు అలవాటుపడి అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరిలోని బంజారా హిల్స్లో నివాసం ఉంటున్న గంధమల్ల భరత్ కుమార్ (36) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత ఆరేళ్లుగా ఆన్లైన్ బెట్టింగ్కు అలవాటు పడటంతో భారీగా అప్పులు చేసినట్లు సమాచారం. బెట్టింగ్లో నష్టపోయి చేసిన అప్పులు తీర్చేందుకు గతంలో ప్లాట్, భూమిని విక్రయించినప్పటికీ, బెట్టింగ్ ఆడటం మానుకోకుండా మరిన్ని అప్పులు చేసినట్లు మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. గర్భిణి అయిన భార్య వైద్యుల సూచన మేరకు గత రెండు నెలలుగా పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో అక్టోబర్ 26వ తేదీ తెల్లవారుజామున భరత్ కుమార్ తన భార్యకు వాట్సాప్ ద్వారా తాను చనిపోతున్నట్లు సందేశం పంపినట్లు తెలిపింది. దీంతో ఆమె భువనగిరిలోని నివాసానికి వచ్చి చూడగా, ఇంటి హాల్లో భర్త మృతి చెంది కనిపించాడు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు భువనగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆన్లైన్ బెట్టింగ్కు దూరంగా ఉండండి ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనం వ్యక్తులను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతో పాటు కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పోలీసులు హెచ్చరించారు. అప్పులు, ఆర్థిక సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు, నమ్మకమైన వ్యక్తులు, నిపుణుల సహాయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హెడ్లైన్ను మరింత తటస్థంగా మార్చండి

## అర్హులైన గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎన్నికలలో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణంలోని గ్రంథాలయాన్ని, మంగళవారం నాడు భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, సందర్శించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై అక్కడ ఉన్న పట్టభద్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. 2023 అక్టోబర్ నాటికి డిగ్రీ పట్టా పొంది అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఎవరూ ఓటరు నమోదును నిర్లక్ష్యం చేయకుండా, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రత్నం రామ కాంత్ సరెళ నరేష్, కోటేష్, కొనిశెట్టి కృష్ణమూర్తి, తిరుపతిరావు దుర్గారావు, విజయ్ నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి, కింద పడి కల్లుగీత కార్మికుడు మృతి



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** పినపాక నియోజకవర్గం లోని ఆళ్లపల్లి మండలం మర్కోడులో కల్లు గీత కార్మికుడు కోతి యాదగిరిగౌడ్ రోజువారీ లాగానే తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా, యాదగిరి గౌడ్, నడుముకు ఉన్న మోపుతాడు ఊడిపోయి, ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి కింద పడి మృతి చెందాడు. కల్లు అమ్ముకొని, కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న యాదిగిరి గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానిక గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీ బిడ్డల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటే సహించం

**ఇ.ఎల్.వి భాస్కర్ కు బీసీ యువజన సంఘం మద్దతు**

**మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ళ కార్తీక్ గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 27 ( తొలివార్త ):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ కు మద్దతుగా ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ..బీసీ బిడ్డ ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతున్నారని తెలిపారు.

**బీసీలు రాజకీయాల్లోకి రాకూడదా?**

బీసీలు రాజకీయాల్లోకి రావొద్దా? బీసీ యువత నాయకులుగా ఎదగకూడదా? ప్రజలకు సేవ చేస్తూ రాజకీయాల్లో తమకంటూ గుర్తింపు తెచ్చుకోకూడదా? అని కార్తీక్ గౌడ్ ప్రశ్నించారు.రాజకీయాలు ఏ ఒక్క సామాజిక వర్గానికి పరిమితం కావని,ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ రాజకీయాల్లో పాల్గొనే హక్కు ఉన్నట్లే బీసీ బిడ్డలకు కూడా సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను రాజకీయ కోణంలో మాత్రమే చూడకుండా,వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గుర్తించాలని కోరారు.ఆయన కార్యక్రమాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో ప్రశ్నించవచ్చని,అయితే ఒక బీసీ వ్యక్తి ప్రజల్లో గుర్తింపు పొందుతూ ఎదగాలని ప్రయత్నిస్తున్నప్పుడు అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు.బీసీలు కేవలం ఓట్లు వేసేవారిగానే మిగిలిపోవాలా? ప్రజా నిర్ణయాల్లో భాగస్వాములు కాకూడదా? అని ప్రశ్నించారు.బీసీ యువత విద్య,ఉద్యోగాలు, వ్యాపారంతో పాటు రాజకీయ రంగంలోనూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బీసీలు ఓట్లు వేయడానికే కాదు.నాయకులుగా ఎదగడానికి,సేవ చేయడానికే కాదు.పాలనలో భాగస్వాములు కావడానికి కూడా అర్హులు అని వీరమళ్ళ కార్తీక్ గౌడ్ స్పష్టం చేశారు.ఇ.ఎల్.వి భాస్కర్ కు బీసీ యువజన సంఘం తరఫున సంఘీభావం తెలియజేస్తూ,బీసీ యువత ఆత్మగౌరవం,సమాన అవకాశాలు,రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ,బీసీ యువజన మునుగోడు నియోజకవర్గ నాయకులు సూర్వి శ్రీకాంత్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త రాజు,యశ్వంత్, మణి,సాయిచరణ్,పండు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన

**ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలో నెల్లిపాక బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు,నిర్వహించిన,అశ్వాపురం--మణుగూరు,మండలాల, జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే,తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు,వాలీబాల్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ బాగా రాణించాలని, తమలోని ప్రతిభను వెలికితీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు, జట్టుగా,పనిచేసే,నైపుణ్యాలను,పెంపొందిస్తాయని,పేర్కొన్నారు.గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు ఎమ్మెల్యే పాయం సూచించారు.విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం.. ప్రజా ప్రభుత్వ లక్ష్యం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, క్రీడలు, యువత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాలు కల్పించడం, వారి భవిష్యత్తుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడం ముఖ్యమని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగే అవకాశాలు,మెరుగుపడతాయని అన్నారు.విద్యార్థుల ఆరోగ్య భద్రతకు,ప్రత్యేక,శ్రద్ధ,అనంతరం క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పరిశీలించారు. విద్యార్థులకు అందుబాటులో ఉంచిన వైద్య సిబ్బంది, మందుల వివరాలను తెలుసుకున్నారు. క్రీడల సమయంలో విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోటీలను సజావుగా నిర్వహించాలని తెలిపారు.ఇలాంటి క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు పరస్పర స్నేహభావం, ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి తమ పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు అండగా**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు, క్రీడా సదుపాయాలు,అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని, వారి అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు, సమన్వయంతో, పనిచేయాలని, ఎమ్మెల్యే,పాయం, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ,మణుగూరు,మండలాల ,ఎంఈఓ,లు,మండల,తహశీల్దార్,సూర్యప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాకా రాములు మాజీ ఎంపీపీ ఉసా అనిల్ కుమార్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఆవుల రవి, తూము వీర రాఘవులు గొల్లపల్లి నరేష్,సాముకూరి వెంకన్న, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న 'ఛలో ఢిల్లీ' ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాలి

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన భద్రాచలం మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జరిగింది. ఈ,కార్యక్రమానికి,ముఖ్యఅధిదిగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. అలాగే ఎల్నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే పరిస్థితులపై ప్రజలు ముందస్తు అప్రమత్తతతో ఉండాలని సూచించారు.ఎల్నినో ప్రభావం--ముందస్తు సన్నద్ధత, సర్, ప్రక్రియ--ఓటు హక్కుల పరిరక్షణ, 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.ఎల్నినో ప్రభావంపై ముందస్తు అప్రమత్తత అవసరం,ఎల్నినో ప్రభావంతో వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలల్లో తీవ్ర వాతావరణ పరిస్థితులు, నీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తే అవకాశాలున్న నేపథ్యంలో ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి వినియోగంలో పొదుపు పాటించడంతోపాటు విద్యుత్ను,బాధ్యతాయుతంగా వినియోగించాలని కోరారు. పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు నమోదు ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు. 2023 సెప్టెంబర్ నాటికి పట్టభద్రులైన అర్హులందరూ తమ ఓటు హక్కును, నమోదు, చేసుకునేలా, పార్టీ,నాయకులు,కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన అర్హులైన పట్టభద్రుల్లో ఏ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోకుండా,మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికి ప్రజలు ఎప్పటికీ అండగా ఉంటారని పేర్కొంటూ, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఓటు హక్కు పరిరక్షణ కోసం 'ఛలో ఢిల్లీ'రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. (సర్) ప్రక్రియ పేరుతో కేంద్రంలోని మోదీ, బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ను అడ్డం పెట్టుకొని,ఓట్ల, తొలగింపునకు, పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఓటర్ల హక్కులపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 'ఓట్ బచావో -- దేశ్ బచావో' నినాదంతో ఓటు హక్కుల పరిరక్షణ,కోసం,పోరాడుతోందని పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, తెలియజేయాలని, పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సరెల్లా నరేష్, కొనిశెట్టి, కృష్ణమూర్తి, తిరుపతిరావు వెంకట్ రెడ్డి గాడి విజయ్, కోటేష్, దుర్గారావు నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు (వార్డు మెంబర్స్) , బూత్ లెవెల్ ఏజెంట్లు బి ఎల్ ఏ, లు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్లు ప్రారంభించిన

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ అసెంబ్లీ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలు మేరకు,అర్హులైన గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక హెల్ప్ డెస్క్లను ఏర్పాటు చేయడం జరిగింది. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ లో ఒకటి, అదేవిధంగా,మొండికుంట,గ్రామపంచాయతీ లోని యూనియన్ బ్యాంక్ పక్కన ఉన్న గణేష్ స్టూడియోలో రెండవది, హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నాడు మొండికుంటలోని గణేష్ స్టూడియోలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అర్హులైన పట్టభద్రులు హెల్ప్ డెస్క్లను సద్వినియోగం చేసుకుని, కావలసిన వివరాలు సమర్పించి ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్లను సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు.పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నవంబర్ 1వ తేదీలోగా ఓటరు నమోదు చేసుకోవాలని ఓరుగంటి రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాకా రాములు మాజీ ఎంపీపీ ఊసా అనిల్ కుమార్,వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, బరాజు సంపత్, మల్లెల మడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఏఎంసి, డైరెక్టర్ తెల్లం వీరభద్రం, తూము వీరాఘవులు, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ సామకూరి వెంకన్న, సింగం శ్రీధర్,రావులపల్లి,నరసింహారావు, మడకం భద్రం, వేముల విజయ్, కంటెం నవీన్, పాటి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం విక్రయించవద్దు..

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి..!**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**





**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( తొలివార్త ):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం విక్రయించవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి లు తెలిపారు.మంగళవారం చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు,పెద్ద కొండూరు,మసీదు గూడెం,గుండ్ల బావి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుకు మద్దతు ధర క్వింటాల్ కు ధర రూ.2416/-లుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని,కొనుగోలు చేసిన ధాన్యానికి నగదు మూడు రోజుల్లోనే రైతు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎల్-నీనో ప్రభావంతో నీటి ఎద్దడి కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు,ఏపీఎం యాదయ్య,సర్పంచ్ లు తిగుళ్ళ చంద్రయ్య,మర్రి వంశీధర్ రెడ్డి,గుండెబోయిన శిరీష ఇస్తారీ,నందగిరి వెంకటేశం,ఉపసర్పంచ్ లు గడ్డం సత్తయ్య,పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి,పల్చం జయమ్మ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాటేపల్లి నవీన్ గౌడ్,మర్రి రాజి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు నల్ల నరేందర్ రెడ్డి,బొబ్బిళ్ల రాజేందర్, జక్కిడి వెంకట్ రెడ్డి, ఏఈఓ లు సోనీ,వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు శ్రీశైలం,ధనలక్ష్మి, నాయకులు బక్క శ్రీనాథ్,బక్క మల్లయ్య,తిగుళ్ళ పెంటయ్య వాకిటి భూపాల్ రెడ్డి,మర్రి శ్యామ్ సుందర్ రెడ్డి,గూడూరు థాను రెడ్డి,గూడూరు నవీన్ రెడ్డి,గుండెబోయిన ఐలయ్య,ముప్పిడి శ్రీనివాస్,నందిగిరి పరమేశ,భీమిడి మల్లారెడ్డి,పల్లె వెంకటేష్,తిగుళ్ళ బాలరాజు,పల్చం సాయి,ఉదరి రమేష్, శివ,మహిళా సంఘాల నాయకురాళ్ళు,తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com
బుధవారం 28 - 10 - 2026

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

**740 మంది విద్యార్థులకు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన**



**రామన్నపేట అక్టోబర్ 27 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట బాలల హక్కుల పరిరక్షణ, లైంగిక వేధింపుల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించడం, చట్టాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ), తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (టీఎస్ఎల్ఎస్ఏ) ఆదేశాల మేరకు బచ్‌పన్ బచావో ఆందోళన్ కార్యక్రమంలో భాగంగా 'కానూన్ జానో -- బచ్‌పన్ బచావో' అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి. రత్నకుమారి సుమారు 740 మంది విద్యార్థులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించాలని, తమ వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం, బాలల హక్కులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందే మార్గాలను వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందాలని సూచించారు. ప్రతి బాలుడు, బాలిక తమ హక్కులను తెలుసుకొని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు కునూరు శ్రీనివాస్, మామిడి వెంకట్ రెడ్డి, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కె. శ్రీశైలం, పారా లీగల్ వాలంటీర్ కె. యాదయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్, కరస్పాండెంట్ జి. నరేందర్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త కొండ జానకి, విద్యార్థులు పాల్గొన్నారు. బాలలపై జరిగే నేరాలను నివారించడం, చిన్నారుల్లో తమ హక్కుల పట్ల అవగాహన పెంపొందించడం, ప్రతి బాలుడికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా గోండు బొబ్బిలి కొమరం భీమ్ 86వ వర్ధంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 27 ( తొలివార్త ):** గోండు బొబ్బిలి ఆదివాసీ అమర వీరుడు కొమరం భీమ్ 86వ వర్ధంతిని, మంగళవారం నాడు మణుగూరు పట్టణంలో ఆదివాసి జేఏసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ యొక్క వర్ధంతిని ఆదివాసి సమాజం స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొమరం భీం వర్ధంతిని స్మరించుకోవడం అంటే కేవలం పూలమాలలు వేయడం కాదు, ఆయన పోరాడిన హక్కులను సాధించుకోవడానికి ఆదివాసులందరూ ఒక సంకల్పం తీసుకోవడం అని జేఏసీ నాయకులు మాట్లాడారు. కొమరం భీమ్ ఆదివాసీలకు నేర్పిన సందేశం ఒక్కటే ఆదివాసీలా హక్కుల కోసం ఆదివాసీలు ఐక్యంగా నిలబడాలని. ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో అడవులు ఉన్నాయి, అపారమైన సహజ వనరులు ఉన్నాయి, ఇసుక ఉంది, భూమి ఉంది, నీరు ఉంది, ఈ వనరుల మధ్య తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసి సమాజం మాత్రం ఇంకా ఉపాధి, విద్య, వైద్యం, ఆర్థికంగా పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు ఉంది.? ఆదివాసీ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పడుతున్నాయి.. గనులు.. ఇసుక ర్యాంపులు.. రవాణా కాంట్రాక్టర్లు.. ఇతర ప్రభుత్వ టెండర్లు.. జరుగుతున్నాయి. అభివృద్ధిని మేము వ్యతిరేకించడం లేదు, పరిశ్రమలు రావాలి.. రహదారులు,నిర్మించాలి.. ప్రజలకు ఉపాధి కల్పించాలి.. కానీ అభివృద్ధి ఫలాలు స్థానిక ఆదివాసీలకు ఎంత వరకు అందుతున్నాయి అనేది ఆలోచన చేయాలి. ఆదివాసీ భూములు ఆదివాసీలా సహజ వనరులు వినియోగంలోకి వస్తున్నప్పుడు ఆదివాసీ యువతకు ఉద్యోగాలు ఎంత వరకు వస్తున్నాయి ప్రభుత్వాలు చెప్పాలి. స్థానిక ఆదివాసి సొసైటీలకు పనులు కాంట్రాక్టులు వ్యాపార అవకాశాలు ఎంత వరకు లభిస్తున్నాయి ఆత్మ పరిశీలనచేసుకోవాలి. ఆదివాసీలకు ఎవరి మీద ద్వేషం లేదు ఆదివాసీలకు కావలసింది వారి హక్కులు.. వారి వాటా.. వారి పిల్లలకు భవిష్యత్తు! ప్రభుత్వాలకు ఆదివాసీ తరఫున విన్నపం ఏమిటంటే ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న రాజ్యాంగ రక్షణలో 5వ షెడ్యూల్, పీసా చట్టం, గ్రామసభ అధికారాలు, అటవీ హక్కుల చట్టం, భూమి బదలాయింపు నిరోధక చట్టం, అలాగే సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు.. టెండర్ నిబంధనలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. గ్రామసభలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా చట్ట ప్రకారం వాటికి ఉన్న అధికారాలను గౌరవించాలి. ఆదివాసీల భూములు అడవులు నీటి వనరులు జీవనోపాధిపై ప్రభావం చూపే నిర్ణయాలలో వర్తించే చట్టపరమైన విధివిధానాలను పాటించాలి. చెప్పుకోవడానికి ఆదివాసీల పేరుతో అభివృద్ధి చూపించడం కాదు ఆదివాసీల జీవితాల్లో అభివృద్ధిని కనిపించాలి. ఆదివాసీల భూమికి రక్షణ కావాలి.. ఆదివాసీలకు అడవిపై హక్కులు కావాలి.. ఆదివాసీ యువతకు ఉపాధి కావాలి.. ఆదివాసీ సొసైటీలకు న్యాయమైన అవకాశాలు కావాలి.. ఆదివాసీల గ్రామ సభలకు చట్టబద్ధమైన గౌరవం కావాలని జేఏసీనాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆదివాసి యువతకు ఆదివాసి హక్కుల గురించి తెలుసుకోమని, చట్టాలను అవగాహన పెంచుకోవాలని, ఆదివాసి గ్రామాల్లో ఏ పనులకు ఎంత నిధులు వస్తున్నాయి.. ఏ టెండర్లు పిలుస్తున్నారు.. ఎవరికి పనులు కేటాయిస్తున్నారు.. అనే వివరాలను అధికారికంగా తెలుసుకోండని, సమాచారం హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించండి, అన్యాయం జరిగితే ఆధారాలతో ఫిర్యాదు చేయండి అవసరమైతే న్యాయపోరాటం చేయండి అంతేగాని చేతగాని వారిలా ఉండకండి అంటూ జేఏసీ నాయకులు యువతకు సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు తుడుం దెబ్బ నాయకులు ఆదివాసి యువజన నాయకులు మహిళ ఆదివాసి జేఏసీ నాయకురాలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావంపై డి.నాగారంలో గ్రామసభ

**రైతులకు,గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం**

**వాతావరణ మార్పులపై అప్రమత్తంగా ఉండాలి..**

**సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్**



**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్-నినో ప్రభావంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఎల్-నినో ప్రభావం,వాతావరణ మార్పులు,రుతుపవనాలపై దాని ప్రభావం గురించి రైతులకు,గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎల్-నినో అంటే సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితి అని వివరించారు. ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు,అధిక ఉష్ణోగ్రతలు,పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని,నీటిని పొదుపుగా వాడాలని,ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు,వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. నీరు,విద్యుత్ ను పొదుపుగా వినియోగించడం ద్వారా ఎల్-నినో ప్రభావాన్ని కొంతమేర తగ్గించవచ్చని అన్నారు. రైతులు గ్రామ ప్రజలందరూ సమిష్టిగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని,చెట్లను నాటి గ్రామాన్ని పచ్చదనంగా మార్చాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సత్యనారాయణ, ఏపీవో ఈశ్వరయ్య,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ విశాల్,పిఏసిఎస్ డైరెక్టర్ మల్కాపురం సుగుణమ్మ వార్డు సభ్యులు ప్రశాంత్,రాము,అమరావతి శ్వేత,అంగన్ వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,రైతులు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ సేవలపై కుట్రపూరిత దుష్ప్రచారం-తీవ్రంగా ఖండిస్తున్నాం

**నిరాధార ఆరోపణలతో ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం**

**రాజకీయ కక్షసాధింపు చర్యలను తిప్పికొడతాం**

**ఇ.ఎల్.వి ఫౌండేషన్ టీం సభ్యులు**



**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( తొలివార్త ):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా,నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ పై కొన్ని పత్రికలు,సోషల్ మీడియా వేదికల్లో మరియు వ్యతిరేక రాజకీయ వర్గాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని, నిరాధార ఆరోపణలను ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఫౌండేషన్ టీం సభ్యులు మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం పేర్కొన్నారు. మునుగోడు గడ్డపై ఇ ఎల్.వి భాస్కర్ చేస్తున్న సామాజిక సేవలను చూసి ఓర్వలేక,ఆయనకు ప్రజల్లో వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక కొంతమంది కావాలనే బురదజల్లే కార్యక్రమానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టి,రాజకీయ లబ్ధి పొందాలనే వారి కుట్రలు ఎప్పటికీ ఫలించవని హెచ్చరించారు.

**పేద విద్యార్థులకు అండగా-ఉచిత ఎంసెట్,నీట్ కోచింగ్:**

పేదరికం ఏ విద్యార్థి చదువుకు అడ్డంకి కాకూడదనే ఉన్నతమైన ఆశయంతో ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ గత రెండు సంవత్సరాలుగా వందలాది మంది నిరుపేద,మధ్య తరగతి విద్యార్థులకు పూర్తి ఉచితంగా ఎంసెట్, నీట్ కోచింగ్ అందిస్తోంది. నిపుణులైన అధ్యాపకులతో,ఉచిత స్టడీ మెటీరియల్,భోజన వసతితో కూడిన ఈ కోచింగ్ వల్ల ఇప్పటికే 300 మందికి పైగా విద్యార్థులు ఇంజనీరింగ్,మెడిసిన్,అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్లు సాధించి తమ కుటుంబాల భవిష్యత్తును మార్చుకున్నారు. ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాన్ని సైతం రాజకీయ కోణంలో చూసి వక్రీకరించడం సిగ్గుచేటని ఫౌండేషన్ పేర్కొంది.

**ప్రజా సంక్షేమమే ఏకైక ధ్యేయం:**

ఫౌండేషన్ కు ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవని,కేవలం సేవా దృక్పథమే తమ లక్ష్యమని ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లకుండా ఉండేందుకు గట్టుప్పల్ మండలంలోని తేరట్ పల్లి గ్రామానికి సొంత నిధులతో స్కూల్ బస్సులను, నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ కు మరో బస్సును విరాళంగా ఇవ్వడం జరిగింది. మండలంలో ఎక్కడ ఆపద వచ్చినా,అనారోగ్య సమస్యలు వచ్చినా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవగాహన శిబిరాలు,జాబ్ మేళాలు నిర్వహించి వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. వేసవిలో తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో బోరు బావులు,మంచినీటి పైపులైన్లు వంటి మానవతా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి

**కక్షసాధింపు రాజకీయాలకు మునుగోడు ప్రజలు బుద్ధి చెబుతారు:**

ఫౌండేషన్ పేరును అడ్డుపెట్టుకుని బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఫౌండేషన్ టీం సభ్యులు డిమాండ్ చేశారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడే, తన సంపాదనలో 50శాతం ప్రజా సేవకే కేటాయిస్తానని వీలునామా రాసి మరి సామాజిక సేవ చేస్తున్నాడని పేర్కొన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం రైతుల కోసం రిజర్వాయర్లు పూర్తి చేయాలని, చౌటుప్పల్ మండల కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిని నవంబర్ 15వ తేదీ వరకు పూర్తి చేయాలని లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని కూడా భాస్కర్ గారు తెలపారని ఇవి వారికి ఎందుకు కనపడవని అన్నారు. ఇలాంటి తప్పుడు కథనాలు రాస్తే మునుగోడు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఇలాంటి అసత్య కథనాలను,ప్రచారాన్ని ప్రజలే తిప్పికొడతారని తెలిపారు. సేవను చూసి ఓర్వలేక ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ,ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ మునుగోడు ప్రజల సంక్షేమం కోసం తన సేవలను మరింత ఉత్సాహంగా,మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని, అభివృద్ధి,విద్య,వైద్య రంగాల్లో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఇ.ఎల్.వి ఫౌండేషన్ టీం సభ్యులు బండమీది కిరణ్,గుండె మల్లేష్, ఎలిజాల శ్రీను,పట్నం బాలకృష్ణ,,ఓర్సు విజయ్,గంజి సునీల్,పందుల రవితేజ, రాసమల్ల ముత్యాలు,కంచర్ల ప్రేమ్ దాస్,సికిమెట్ల హేమెందర్,వనం వీరస్వామి,మంచాల ప్రశాంత్,గొందిమల్ల మురళి,వట్టికోటి వంశీ,తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ కాలనీ లో కార్డెన్ అండ్ సెర్చ్...

**భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఆదేశాల మేరకు...**

**పాల్వంచ డిఎస్పి సతీష్, ఆధ్వర్యంలో**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 27 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల సారపాక గ్రామపంచాయతీ సుందరయ్య నగర్ కాలనీ లో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి ప్రతి ఇంటిని తనిఖీ చేసి కాలనీ లో ఎవరైనా అనుమానితులు ఉన్నారా అని, గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు గురించి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని కారణంగా 43 ద్విచక్ర వాహనాలు గుర్తించి ( బైకులు ఆటోలు మొ॥..), వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి నిబంధనలు ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని పోలీసులు తెలిపారు. పాల్వంచ డిఎస్పి సతీష్, సీఐ సతీష్ కుమార్, మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా గంజాయి సేవించే వాళ్ళు ఉన్నా లేదా అక్రమ రవాణా చేసిన, మాకు సమాచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామనీ తెలిపారు. సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలు కొని ఇబ్బందులకు గురి కావద్దని వాహనం కొనే ముందు ఆ వాహనం దొంగదా లేక దానిపై ఏమైనా గాంజాయి కేసులు ఉన్నాయా సరైన పత్రాలు ఉన్నాయా లేవా అని చూసుకున్న తర్వాతనే వాహనం ను కొనుగోలు చేయాలి ఒకవేళ వాహనం అమ్మే వ్యక్తిపై అనుమానం వస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. వాహన దారులందరూ సరైన పత్రాలు కలిగి ఉండాలని వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, పౌరులందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, బూర్గంపాడు మండల ఎస్సై మేడ ప్రసాద్, నాగ భిక్షం, రామ్మూర్తి, పాల్వంచ టౌన్ ఎస్ఐ విజయ, పాల్వంచ రూరల్ ఎస్ఐ సురేష్, ములకలపల్లి ఎస్ఐ మధు ప్రసాద్, మరియు డాగ్స్ స్క్వాడ్, మరియు బూర్గంపాడు హెడ్ కానిస్టేబుల్స్ సురేష్ నాయుడు, కృష్ణ, మంగీలాల్, మరికొందరు సిబ్బంది సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన డి.సతీష్ రెడ్డికి ఘన సన్మానం

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**



**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( తొలివార్త ):** చౌటుప్పల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి.సతీష్ రెడ్డిని పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో సిఐ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,సర్పంచుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిర్కటి నిరంజన్ గౌడ్,ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలరాజు కురుమ, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవ రెడ్డి,యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కృష్ణ,చిట్టంపల్లి సాయి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

**'ఓటు బచావో దేశ్ బచావో' కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**వలిగొండ, అక్టోబర్ 27 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐసీసీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌లో నిర్వహించిన 'ఓటు బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకుడు శ్రీరాం భూపాల్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియ ఓటర్ల నమోదు కంటే ఓట్ల తొలగింపునకు దారితీస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ ప్రక్రియ ద్వారా ప్రజల ఓటు హక్కును దెబ్బతీస్తోందని విమర్శించారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంటూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని అన్నారు. ఓటు హక్కును పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రజాస్వామ్యానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలనే లక్ష్యంతో బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న 'ఓటు బచావో -- దేశ్ బచావో' ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మున్సిపల్ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పంతంగిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం-నిర్వాహకులు**



**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం శ్రీ హనుమాన్ ఎఫ్.పి.ఓ మాక్స్ ఆధ్వర్యంలో పంతంగి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పంతంగి,జైకేసారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,పిఏసిఎస్ చైర్మన్ ఈడుదుల ముస్తాన్ బాబు యాదవ్,చౌటుప్పల్ తహశీల్దార్ బి.వీరబాయి,ఆర్ఐ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యంలో తేమ,మట్టి పెడ్డలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించామని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,ఏపీసీఎస్ వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి, చౌటుప్పల్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,సింగిల్ విండో డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆయా గ్రామాల సర్పంచ్ లు కాకి శ్రీలత సుందర్,సమ్మిరెడ్డి భారతమ్మ, జనార్ధన్ రెడ్డి,ఉపసర్పంచులు బోయ సదానందం,బోదాసు స్వాతి,పంతంగి కాంగ్రెస్,బోయ రామచందర్,బీజేపీ బీఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు మరియు రైతులు,గ్రామ పెద్దలు,గ్రామాల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై గ్రామ సభ



**తుర్కపల్లి, అక్టోబర్ 27 ( తొలివార్త ):** ఎల్ నినో ప్రభావం పై తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో మంగళవారం గ్రామసభను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ ,ఎంపీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్ నేను ప్రభావం నేపథ్యంలో వాతావరణ మార్పులు వర్షపాతం ఎండ తీవ్రత త్రాగునీటి సమస్యపై ముందస్తు జాగ్రత్తల కోసం గ్రామసభను నిర్వహించినట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణము వాటి ఆవశ్యకతపై చర్చించారు .ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలని నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో నీటి సంరక్షణ చర్యలను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోనే జహంగీర్ ,వార్డు సభ్యులు తుటి సుమలత మహేష్ , తుటి రవి కిరణ్ ,లింగాల సత్యం, బండారి స్వప్న కుమార్, గోధుమ కుంట మధు ,కొండ పద్మ ,కొండ పాండు, వాటర్ ఏఇ, ఫీల్డ్ అసిస్టెంట్, వ్యవసాయ శాఖ ,విద్యుత్ శాఖ, అధికారులు, జిపిఓ మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## బుడ్డగూడెం మహిళా సంఘం భవనానికి భూమిపూజ

**స్థలదాత సోడే ఖుసిందా, తోలయ్యను ప్రశంసించిన**

**సోడే ఉమాదేవి ఫార్మ్ ఫండ్ పథకాన్ని తనిఖీ చేసిన**

**ఎంపీడీవో జమలారెడ్డి**





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 27 ( తొలివార్త ):** బుడ్డగూడెం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎంపీడీవో జమలారెడ్డి భూమిపూజ చేశారు. ఈ పథకం వి -బిజీ -రామ్-జి నిధులతో 10 లక్షల అంచనతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశం నిర్వహించుకోవడం, మహిళా సంఘాల పొదుపులు రుణాలు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సోంపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో జమలారెడ్డి ఫార్మ్ ఫండ్ పథకాన్ని తనిఖీ చేసి అమలు తీరును పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ, సంబంధిత పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి

వేపలగడ్డ సమస్య గురించి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ బొల్లి నిరోష

మాజీ జెడ్పిటిసి విజయ గాంధీ ఆధ్వర్యంలో



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 27 ( తొలివార్త ):**బూర్గంపాడు మండల పరిధిలోని సదురు వేపలగడ్డ గ్రామం లో గత నెల 25-09-2026 న కురిచిన భారీ ఈదురు గాలులు వర్షాలు తుఫాన్ ప్రభావం వలన 9 ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయ్యని, మరియు చెట్లు, విద్యుత్ స్థంబాలు, పంటపొలాలు నీట మునిగి రైతులు నష్టపోయాయని, స్థానిక ప్రజలు,రైతుల ఆవేదనతో గ్రామాల్లో దయనీయ పరిస్థితిలు నెలకొన్నాయని,అపారమైన ఆస్తి నష్టం, పంట నష్టం వాటిల్లిందని దెబ్బతిన్న 9 మంది కుటుంబ సభ్యులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మరియు పంటలను అధికారులు వెంటనే పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలని,వెను వెంటనే ప్రభుత్వయంత్రాంగం, సంబంధిత అధికారులు త్వరగతిన చర్యలు చేపట్టాలని ఇట్టి విషయం పై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి గ్రామస్థులతో వేపలగడ్డ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి విజయ గాంధీ తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ బొల్లి నిరోష ఉప సర్పంచ్ బొౖర రాములమ్మ బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, బూర్గంపాడు మండల ఆదివాసీ అధ్యక్షులు తాటి సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు తాటి వెంకటేశ్వర్లు , కుంజ విశ్వనాధం , మరియు మహిళలు గ్రామ యువత తదితరులు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ఎస్సై నాగరాజు



**నూతనకల్... అక్టోబర్ 27 ( తొలివార్త ):**పోలీస్ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎస్సై నాగరాజ్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో పోలీస్ వారి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం సమర్పించిన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ ర్యాలీలో గ్రామస్తులు యువకులు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హాస్టల్లో విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

డివిజన్ అధికారి ఉపేందర్ రెడ్డి



**నూతనకల్.. అక్టోబర్ 27 ( తొలివార్త ):**రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఏ బి సి డి ఓ సూర్యాపేట డివిజన్ అధికారి ఉపేందర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని వారికి తెలిపా ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన అధికారులు..



**నూతనకల్, అక్టోబర్ 27 ( తొలివార్త ):**మండల పరిధిలోని రామలింగాపురం గ్రామంలో వి బి జి రాంజీ పథకం కింద జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను మంగళవారం మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పేర్కొన్నారు. జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి నిబంధనల ప్రకారం పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఎ భారతి, ఎంపీడీవో సునీత, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి శర్మ, టి ఏ స్వరూప, ఎఫ్ ఎ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు.

వైరా నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి ఆర్ జె సి కృష్ణ.

కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగొద్దు కార్యకర్తలకు పిలుపు.



**కొణిజర్ల అక్టోబర్ 27 ( తొలివార్త ):** కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దని వైరా నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ ఆర్ జె సి కృష్ణ అన్నారు. మంగళవారం కొనిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ముఖ్య కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే వైరా నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఏమైనా ఉంటే పాలకులు చూపించాలని బహిరంగ సవాల్ విసిరారు. కొనిజర్ల మండలం నుండి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరటం పట్ల వారి విజ్ఞతకే వదిలేస్తామని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఆ ప్రాంత అభివృద్ధికి నాయకులు కట్టుబడి ఉండాలని చూపించారు. కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్క కార్యకర్త బిఆర్ఎస్ అభివృద్ధికి సైనికుడిగా పని చేయాలని కోరారు. పార్టీ వేడి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరుతామంటే వెనక కుర్చీ తప్ప ముందుండదని ముందే తెలిసి చెప్పారు. పార్టీ లాంటి పెట్టుకుని ఉన్నవారికి పెద్దపేట వేస్తామని పార్టీ అధిష్టానం గతంలోని తేల్చి చెప్పిందని పార్టీ కోసం పనిచేసే వారికే పదవులని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు కిలారు మాధవరావు చల్లా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి పుల్లయ్య.

వైరా డివిజన్ కమిటీ గూగు లోతు శివ అధ్యక్షతన.



**వైరా అక్టోబర్ 27 ( తొలివార్త ):** వైరా విక్రమ్ భవన్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కమిటీ సమావేశం గూగులోతు శివ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం వల్ల రైతన్న చేసిన పంటలు ఎండిపోయి తీవ్రమైన ఆర్థిక నష్టం జరిగిందని కనుక తక్షణమే రైతందానికి కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఆర్థిక సహకారం అందించాలని రైతు సంఘం ఆత్మహత్యలు చేసుకుంటున్నా కనీసం వారిని పలకరించే పని కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని పేదలందరికీ అందరం ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి సర్పంచులకు అధికారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ వైరా డివిజన్ ఇంచార్జ్ గండమల రామయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేదలందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ రద్దు చేసి గ్రామ సర్పంచ్లు అధికారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ లాల్మియా డివిజన్ నాయకులు పాశం అప్పారావు ఎలదండి బాబు కొండే వెంకటేశ్వర్లు గుగులో శివ మేడికొండలరావు కే దుర్గయ్య గోగుల సోములు రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్ షేక్ జానీ, బండారి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ కి వినతి పత్రం అందించిన టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

డీఎస్సీ 2024 ఉపాధ్యాయులకు తక్షణమే ప్రొబెషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు ఇవ్వాలి.



**ఖమ్మం అక్టోబర్ 27 ( తొలివార్త ):** ప్రొబిషన్ డిక్లరేషన్ ఉత్తర్వులుకై టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఆధ్వర్యంలో డీఈఓ కి వినతి పత్రం అందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి వేగవంతమైన చర్యలకే హామీ ఇచ్చారు. డీఎస్సీ 2024 ఉద్యోగులకు రెండో ఇంక్రిమెంట్ మంజూరు కై అవసరమైన ప్రవేశం డిక్లేషన్ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న కోశాధికారి వల్లనకొండ రాంబాబు కార్యదర్శులు షేక్ ఉదుండి షరీఫ్ పెనబాక సురేష్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి కి ఐడీసీ నందు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రిక ప్రకటనలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొబిషన్ డెకరేషన్ ఉత్తర్వుల విడుదలక అవసరమైన పర్మినెంట్ ప్రొసీడింగ్స్ తదితర చర్యలను వేగవంతం చేసినట్లు చెప్పారు. ఉపాధ్యాయులకు రెండో విక్రిమెంట్ మంజూరు విషయంలో గతంలో ఎటువంటి ఆటంకాలు లేనప్పటికీ ఇటీవల విడుదలైన కోర్టు తీర్పును అనుసరించి ట్రెజరీ అధికారుల నుండి అభ్యంతరం రావడంతో రాష్ట్ర అకౌంట్స్ అండ్ ట్రెజరీ అధికారులను ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రాతినిధ్యం చేయటం జరిగిందని అన్నారు. యుటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారికి ఖజానా శాఖ నుండి లేఖ రాయడం అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు జిల్లా విద్యాశాఖ అధికారులకు రెండో ఇంక్రిమెంట్ మంజూరుకు అవసరమైన ప్రవేశం డెకరేషన్ ఉత్తరం తక్షణమే విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలని సూచిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథంలోనే ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతికి రాతపూర్వక ప్రాతినిధ్యం చేయటం జరిగింది. ఈ వినతి పత్రం అందించిన వారిలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు మహమ్మద్ షరీఫ్ శ్యాంబాబు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పగటిపూట ఎండలు రాత్రికి పడిపోతున్న ఉష్ణోగ్రతలు తెలంగాణలో మొదలైన చలి

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శివారు ప్రాంతాలు, ఐటీ కారిడార్ పరిసరాల్లో చలి గాలులు వీస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా గత రెండు మూడ్రోజులుగా చలి ప్రభావం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంపై కూడా చలి ప్రభావం ఉంది. పగటి పూట ఎండ తీవ్రత అధిక స్థాయిలోనే కొనసాగుతున్నా, రాత్రి ఏడు దాటగానే ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

### పటాన్‌చెరులో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రత

శివారు ప్రాంతాలు, ఐటీ కారిడార్ వంటి పరిసరాల్లో చలి గాలుల ప్రభావం ఎక్కువగానే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ప్రాంతంలో కనిష్ఠ ఉష్ణోగ్రత ఏకంగా 13 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడం ఆందోళనకరంగా మారింది. ఇక్కడి



సాధారణ ఉష్ణోగ్రత కంటే ఇది 5.3 డిగ్రీలు తక్కువగా నమోదైంది.

### పలు ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా

ఇక రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో సైతం చలి ప్రభావం తీవ్రంగా ఉంది. అక్కడ 15.0 డిగ్రీల సెల్సియస్ అంటే సాధారణం కంటే 3.6 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ముఖ్యమైన ప్రాంతాల్లో వాతావరణం కాస్త నిలకడగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 19.6 డిగ్రీలు, హకీంపేటలో 19.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రాత్రి నమోదయ్యాయి. మేడ్చల్ జిల్లాలోని దుండిగల్‌లో 18 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పరిసరాల్లో మాత్రం సాధారణం కంటే 4 డిగ్రీలు ఎక్కువగా అంటే 22 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యింది.

### బయట నడక వద్దు

ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో చలి పెరుగుతున్న నేపథ్యంలో గుండెకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉదయాన్నే ఆరు బయట తిరగకపోవడం ఉత్తమమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యాయామం చేయొద్దని చెబుతున్నారు. చల్లదనంతో గుండె రక్తాన్ని పంపింగ్ చేయడంతో సమస్యలు తలెత్తే ప్రమాదముందని సూచిస్తున్నారు. దీంతో గుండెపోటు కూడా వచ్చే ప్రమాదముంటుందని అంటున్నారు. వృద్ధాప్యంలో ఉన్నవాళ్లు చలికాలంలో తెల్లవారుజామునే వాకింగ్‌కు వెళ్లొద్దని, వెచ్చటి దుస్తులు వేసుకుని ఎండ వచ్చిన తర్వాతే నడవాలన్నారు. ధ్యానం, యోగా లాంటివి చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.

# వైద్యం కోసం పశ్చిమబెంగాల్ నుంచి హైదరాబాద్‌కు

### డబ్బులు చాలక తల్లీకుమార్తెల చోరీల బాట

పశ్చిమ బంగాల్‌కు చెందిన తల్లీకుమార్తెలు భర్త ఆసుపత్రి ఖర్చుల కోసం దొంగతనాలకు పాల్పడ్డారు. చోరీలపై నిఘా పెట్టిన జీఆర్పీ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారిద్దరూ తల్లీకుమార్తెలు. నాలుగు నెలల క్రితం బంగాల్ నుంచి హైదరాబాద్ వచ్చారు. రైల్వే స్టేషన్‌లలో రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన సొత్తును ప్రముఖ ఆస్పత్రిలో బిల్లు కడుతున్నారు. ఇంతకీ ఎవరు వారు ఎందుకు దొంగతనాలకు పాల్పడుతున్నారు ఆస్పత్రిలో డబ్బును ఎందుకు కడుతున్నారుపశ్చిమ బెంగాల్‌కు చెందిన జమున భర్త తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ఏడాది జులైలో కుమారుడు ఆనంద్, కుమార్తె మాలతితో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. గచ్చిబౌలి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటూ ప్రముఖ ఆసుపత్రిలో తండ్రికి చికిత్స అందిస్తున్నారు. చికిత్సకు ఖర్చులు పెరిగిపోవడం, ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో వారంతా డైలమాలో పడ్డారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో రద్దీగా ఉండే రైల్వేస్టేషన్‌లు, బస్ స్టేషన్లలో ప్రయాణికుల హడావిడిని ఆసరాగా చేసుకుని తల్లీకుమార్తెలు దొంగతనాలకు ఒడిగట్టారు.

### ప్రయాణికుల రద్దీని అనుకూలంగా మార్చుకున్న తల్లీకుమార్తె

గతంలోనూ వీరికి దొంగతనాలు చేసిన అనుభవం ఉండటంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని తల్లీకుమార్తెలు అనుకూలంగా మార్చుకున్నారు. ముఖ్యంగా ప్రయాణికులు రైలెక్కే సమయంలో మహిళలను లక్ష్యంగా చేసుకునేవారు. హ్యాండ్‌బ్యాగులు, లగేజీ బ్యాగుల జిప్పులను చాకచక్యంగా తెరిచి అందులోని బంగారు ఆభరణాలు, నగదును కాజేసే వారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ముందుగా కుమార్తె మాలతి చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ, ఎవరైనా తమను అనుమానిస్తున్నారా పోలీసులు అటువైపు వస్తున్నారా అనే విషయాలపై నిఘా పెట్టేది. తల్లి జమునా రద్దీలో ప్రయాణికులను అనుసరిస్తూ బ్యాగుల్లోని విలువైన వస్తువులను అపహరించేదని పోలీసులు గుర్తించారు.

### నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న చోరీలపై నిఘా పెట్టిన జీఆర్పీ పోలీసులు, ఆర్‌పీఎఫ్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్-1లో అనుమానాస్పదంగా తిరుగుతున్న జమున, మాలతిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా చోరీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుల నుంచి 7 తులాల బంగారు ఆభరణాలు, రూ.10,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన సొత్తు విలువ దాదాపు రూ.10 లక్షల పైనే ఉంటుందని తెలిపారు. నిందితులిద్దరినీ



అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులు వెల్లడించారు.పశ్చిమ బంగాల్‌కు చెందిన తల్లి జమున, కుమార్తె మాలతిలను అరెస్ట్ చేశాం. జమున భర్త తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. 70 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10,000 నగదు స్వాధీనం చేసుకున్నాం. - సాయి ఈశ్వర్ గౌడ్, సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ రైల్వే స్టేషన్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైలెక్కే సమయంలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

# 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది హోంమంత్రి అనిత

ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్నబ్ హై అలర్ట్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అతి తీవ్రతుపాను 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు రాష్ట్ర యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అత్యవసర సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు: ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలను అవసరమైనప్పుడు వెంటనే తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అత్యవసర సహాయం కోసం



విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 1070, 112ను సంప్రదించాలని సూచించారు.

### నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలి: మంత్రి గొట్టిపాటి

అర్నబ్ తుపాను వేళ విద్యుత్ శాఖలో నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవి అధికారులను ఆదేశించారు. ఎక్కడ విద్యుత్ స్తంభాలు కూలిపోయినా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టేందుకు తగినన్ని స్తంభాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావం లేని ప్రాంతాల నుంచి సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు తరలించి అందుబాటులో ఉంచాలని సూచించారు. నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ విద్యుత్ వ్యవస్థకు జరిగే నష్టాన్ని వీలైనంత తగ్గించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని, ఎక్కడా ప్రాణనష్టం సంభవించకుండా సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని మంత్రి గొట్టిపాటి రవి ఆదేశించారు.తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. మనమిత్ర నెంబర్ 9552300009 నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేసి సేవల జాబితాలో అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. రిపోర్ట్ ఇష్యూస్, కన్ఫర్మ్, రిజిస్ట్రేషన్ ఆప్షన్లను వరుసగా ఎంపిక చేసుకోవాలి. అక్కడ పేరు, జిల్లా, మండలం వివరాలతో పాటు సమస్యను నమోదు చేయాలి. సమస్యకు సంబంధించిన ఫోటోలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు.

# సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబు

### 3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సిరిమానోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సిరిమానోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకను తిలకించేందుకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు పైడితల్లి అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మాన్సాస్ ట్రస్టు తరఫున పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తెలు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, విద్యావతి దేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు కోటలోని శ్రీ ఆంజనేయస్వామి, లక్ష్మీదేవి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు సైతం అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.సిరిమానోత్సవానికి విశిష్ట స్థానం : పైడితల్లి అమ్మవారి పండుగలో సిరిమానోత్సవానికి విశిష్ట స్థానం ఉంది. ఏటా విజయదశమి అనంతరం వచ్చే మంగళవారం నిర్వహించే ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. సిరిమానును అధిరోహించిన అమ్మవారి పూజారి ఊరేగింపులో పాల్గొనడం ఈ ఉత్సవంలో ప్రధాన ఘట్టం. ఈ



సిరిమానోత్సవానికి మూడు లక్షల మంది వరకు భక్తులు వస్తారన్న అంచనాతో 3,500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవ ప్రాంతంలో రద్దీని నియంత్రించడం, భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా చూడటం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంపై దృష్టి సారించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి.సిరిమానోత్సవాన్ని సమయానికి పూర్తి చేయడం కోసం ప్రయత్నిస్తున్నాం. లైట్ ఉన్నప్పుడయితే ఎక్కువ మంది చూడటానికి అవకాశం ఉంటుంది. ఏ విధమైన దొంగతనాలు జరగకుండా ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటల వరకు సిరిమాను ఆలయం దగ్గరికి చేర్చడానికి ప్రయత్నిస్తున్నాం. 3 గంటల నుంచి సిరిమా ఊరేగింపు మొదలు పెట్టి సాయంత్రం 5 గంటలకల్లా పూర్తి చేయాలనే ఉద్దేశంతో అన్ని డిపార్ట్‌మెంట్‌లతో కలిసి పని చేస్తున్నాం. - శిరీష, ఆలయ ఈవో

తొలివార్త
RNI : TGTEL/25/A0357
తెలుగు దిన పత్రిక



# పగటిపూట ఎండలు రాత్రికి పడిపోతున్న ఉష్ణోగ్రతలు తెలంగాణలో మొదలైన చలి

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శివారు ప్రాంతాలు, ఐటీ కారిడార్ పరిసరాల్లో చలి గాలులు వీస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా గత రెండు మూడ్రోజులుగా చలి ప్రభావం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంపై కూడా చలి ప్రభావం ఉంది. పగటి పూట ఎండ తీవ్రత అధిక స్థాయిలోనే కొనసాగుతున్నా, రాత్రి ఏడు దాటగానే ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



## పటాన్‌చెరులో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రత

శివారు ప్రాంతాలు, ఐటీ కారిడార్ వంటి పరిసరాల్లో చలి గాలుల ప్రభావం ఎక్కువగానే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ప్రాంతంలో కనిష్ఠ ఉష్ణోగ్రత ఏకంగా 13 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడం ఆందోళనకరంగా మారింది. ఇక్కడి సాధారణ ఉష్ణోగ్రత కంటే ఇది 5.3 డిగ్రీలు తక్కువగా నమోదైంది.

## పలు ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా

ఇక రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో సైతం చలి ప్రభావం తీవ్రంగా ఉంది. అక్కడ 15.0 డిగ్రీల సెల్సియస్ అంటే సాధారణం కంటే 3.6 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ముఖ్యమైన ప్రాంతాల్లో వాతావరణం కాస్త నిలకడగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 19.6 డిగ్రీలు, హకీంపేటలో 19.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రాత్రి నమోదయ్యాయి. మేడ్చల్ జిల్లాలోని దుండిగల్‌లో 18 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పరిసరాల్లో మాత్రం సాధారణం కంటే 4 డిగ్రీలు ఎక్కువగా అంటే 22 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యింది.

## బయట నడక వద్దు

ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో చలి పెరుగుతున్న నేపథ్యంలో గుండెకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉదయాన్నే ఆరు బయట తిరగకపోవడం ఉత్తమమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యాయామం చేయొద్దని చెబుతున్నారు. చల్లదనంతో గుండె రక్తాన్ని పంపింగ్ చేయడంతో సమస్యలు తలెత్తే ప్రమాదముందని సూచిస్తున్నారు. దీంతో గుండెపోటు కూడా వచ్చే ప్రమాదముంటుందని అంటున్నారు. వృద్ధాప్యంలో ఉన్నవాళ్లు చలికాలంలో తెల్లవారుజామునే వాకింగ్‌కు వెళ్లొద్దని, వెచ్చటి దుస్తులు వేసుకుని ఎండ వచ్చిన తర్వాతే నడవాలన్నారు. ధ్యానం, యోగా లాంటివి చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.

# వైద్యం కోసం పశ్చిమబెంగాల్ నుంచి హైదరాబాద్‌కు

## డబ్బులు చాలక తల్లీకుమార్తెల చోరీల బాట

పశ్చిమ బంగాల్‌కు చెందిన తల్లీకుమార్తెలు భర్త ఆసుపత్రి ఖర్చుల కోసం దొంగతనాలకు పాల్పడ్డారు. చోరీలపై నిఘా పెట్టిన జీఆర్పీ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారిద్దరూ తల్లీకుమార్తెలు. నాలుగు నెలల క్రితం బంగాల్ నుంచి హైదరాబాద్ వచ్చారు. రైల్వే స్టేషన్‌లలో రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన సొత్తును ప్రముఖ ఆస్పత్రిలో బిల్లు కడుతున్నారు. ఇంతకీ ఎవరు వారు ఎందుకు దొంగతనాలకు పాల్పడుతున్నారు ఆస్పత్రిలో డబ్బును ఎందుకు కడుతున్నారుపశ్చిమ బెంగాల్‌కు చెందిన జమున భర్త తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ఏడాది జులైలో కుమారుడు ఆనంద్, కుమార్తె మాలతితో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. గచ్చిబౌలి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటూ ప్రముఖ ఆసుపత్రిలో తండ్రికి చికిత్స అందిస్తున్నారు. చికిత్సకు ఖర్చులు పెరిగిపోవడం, ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో వారంతా డైలమాలో పడ్డారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో రద్దీగా ఉండే రైల్వేస్టేషన్‌లు, బస్ స్టేషన్లలో ప్రయాణికుల హడావిడిని ఆసరాగా చేసుకుని తల్లీకుమార్తెలు దొంగతనాలకు ఒడిగట్టారు.

## ప్రయాణికుల రద్దీని అనుకూలంగా మార్చుకున్న తల్లీకుమార్తె

గతంలోనూ వీరికి దొంగతనాలు చేసిన అనుభవం ఉండటంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని తల్లీకుమార్తెలు అనుకూలంగా మార్చుకున్నారు. ముఖ్యంగా ప్రయాణికులు రైలెక్కే సమయంలో మహిళలను లక్ష్యంగా చేసుకునేవారు. హ్యాండ్‌బ్యాగులు, లగేజీ బ్యాగుల జిప్పులను చాకచక్యంగా తెరిచి అందులోని బంగారు ఆభరణాలు, నగదును కాజేసే వారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ముందుగా కుమార్తె మాలతి చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ, ఎవరైనా తమను అనుమానిస్తున్నారా పోలీసులు అటువైపు వస్తున్నారా అనే విషయాలపై నిఘా పెట్టేది. తల్లి జమునా రద్దీలో ప్రయాణికులను అనుసరిస్తూ బ్యాగుల్లోని విలువైన వస్తువులను అపహరించేదని పోలీసులు గుర్తించారు.

## నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న చోరీలపై నిఘా పెట్టిన జీఆర్పీ పోలీసులు, ఆర్‌పీఎఫ్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్-1లో అనుమానాస్పదంగా తిరుగుతున్న జమున, మాలతిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా చోరీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుల నుంచి 7 తులాల బంగారు ఆభరణాలు, రూ.10,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన సొత్తు విలువ దాదాపు రూ.10 లక్షల పైనే ఉంటుందని తెలిపారు. నిందితులిద్దరినీ



అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులు వెల్లడించారు.పశ్చిమ బంగాల్‌కు చెందిన తల్లి జమున, కుమార్తె మాలతిలను అరెస్ట్ చేశాం. జమున భర్త తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. 70 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10,000 నగదు స్వాధీనం చేసుకున్నాం. - సాయి ఈశ్వర్ గౌడ్, సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ రైల్వే స్టేషన్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైలెక్కే సమయంలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

# 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది హోంమంత్రి అనిత

ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్నబ్ హై అలర్ట్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అతి తీవ్రతుపాను 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు రాష్ట్ర యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అత్యవసర సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు: ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలను అవసరమైనప్పుడు వెంటనే తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అత్యవసర సహాయం కోసం




విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 1070, 112ను సంప్రదించాలని సూచించారు.

## నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలి: మంత్రి గొట్టిపాటి

ఆర్నబ్ తుపాను వేళ విద్యుత్ శాఖలో నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవి అధికారులను ఆదేశించారు. ఎక్కడ విద్యుత్ స్తంభాలు కూలిపోయినా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టేందుకు తగినన్ని స్తంభాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావం లేని ప్రాంతాల నుంచి సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు తరలించి అందుబాటులో ఉంచాలని సూచించారు. నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ విద్యుత్ వ్యవస్థకు జరిగే నష్టాన్ని వీలైనంత తగ్గించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని, ఎక్కడా ప్రాణనష్టం సంభవించకుండా సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని మంత్రి గొట్టిపాటి రవి ఆదేశించారు.తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. మనమిత్ర నెంబర్ 9552300009 నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేసి సేవల జాబితాలో అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. రిపోర్ట్ ఇష్యూస్, కన్ఫర్మ్, రిజిస్ట్రేషన్ ఆప్షన్లను వరుసగా ఎంపిక చేసుకోవాలి. అక్కడ పేరు, జిల్లా, మండలం వివరాలతో పాటు సమస్యను నమోదు చేయాలి. సమస్యకు సంబంధించిన ఫొటోలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు.

# సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబు

3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సిరిమానోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సిరిమానోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకను తిలకించేందుకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు పైడితల్లి అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మాన్సాస్ ట్రస్టు తరఫున పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తెలు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, విద్యావతి దేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు కోటలోని శ్రీ ఆంజనేయస్వామి, లక్ష్మీదేవి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు సైతం అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.సిరిమానోత్సవానికి విశిష్ట స్థానం : పైడితల్లి అమ్మవారి పండుగలో సిరిమానోత్సవానికి విశిష్ట స్థానం ఉంది. ఏటా విజయదశమి అనంతరం వచ్చే మంగళవారం నిర్వహించే ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. సిరిమానును అధిరోహించిన అమ్మవారి పూజారి ఊరేగింపులో పాల్గొనడం ఈ ఉత్సవంలో ప్రధాన ఘట్టం. ఈ సిరిమానోత్సవానికి మూడు లక్షల మంది వరకు భక్తులు వస్తారన్న అంచనాతో 3,500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవ ప్రాంతంలో రద్దీని నియంత్రించడం, భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా చూడటం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంపై దృష్టి సారించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి.సిరిమానోత్సవాన్ని సమయానికి పూర్తి చేయడం కోసం



ప్రయత్నిస్తున్నాం. లైట్ ఉన్నప్పుడయితే ఎక్కువ మంది చూడటానికి అవకాశం ఉంటుంది. ఏ విధమైన దొంగతనాలు జరగకుండా ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటల వరకు సిరిమాను ఆలయం దగ్గరికి చేర్చడానికి ప్రయత్నిస్తున్నాం. 3 గంటల నుంచి సిరిమా ఊరేగింపు మొదలు పెట్టి సాయంత్రం 5 గంటలకల్లా పూర్తి చేయాలనే ఉద్దేశంతో అన్ని డిపార్ట్‌మెంట్‌లతో కలిసి పని చేస్తున్నాం. - శిరీష, ఆలయ ఈవో

# సమస్య ఉంటే ఫిర్యాదు చెయ్యండిలా తుపాను వేళ మనమిత్ర సేవలు

తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. 9552300009 నంబర్‌కు మెసెజ్ చేసి అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. తుపాను వేళ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏదైనా సమస్యలుంటే మనమిత్ర ద్వారా ఫిర్యాదు చేయొచ్చని అధికారులు సూచించారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా వైద్యారోగ్య శాఖ అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆ నంబర్‌కి ఫిర్యాదు: తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. మనమిత్ర నెంబర్ 9552300009 నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేసి సేవల జాబితాలో అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. రిపోర్ట్ ఇష్యూస్, కన్ఫర్మ్, రిజిస్ట్రేషన్ ఆప్షన్లను వరుసగా ఎంపిక చేసుకోవాలి. అక్కడ పేరు, జిల్లా, మండలం వివరాలతో పాటు సమస్యను నమోదు చేయాలి. సమస్యకు సంబంధించిన ఫొటోలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు.ఫిర్యాదును స్థానిక అధికారులకు పంపించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆర్టీజీఎస్ అధికారులు చెప్పారు. మరోవైపు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఉప ఆరోగ్య కేంద్రాల నుంచి భోదనాసుపత్రుల వరకు 6,431 అత్యవసర పడకలు, 630 వైద్య బృందాలు, 254 అంబులెన్సులు, 136 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు, 326 సంచార వాహనాలను సిద్ధం చేసింది.మంత్రుల సూచనలు: తుపాను వేల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు నారాయణ, సంధ్యారాణి అధికారులకు సూచించారు. చెట్ల కింద, గుట్టల సమీపంలో, భారీ హోర్డింగ్‌ల వద్ద నిలబడవద్దని హెచ్చరించారు. రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. మరోవైపు తుపాను దృష్ట్యా పలు జిల్లాల కలెక్టర్లు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ ఆహారం, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా షెల్టర్లకు తరలించాలని నిర్దేశించారు. ఆరోగ్య, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు.కాకినాడ జిల్లా కలెక్టర్




హరేందీర ప్రసాద్, పాడా పీడీ శివరాం ప్రసాద్ ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్ తెలిపారు. సుమారు 3 వేల మంది సిబ్బందిని అందుబాటులో ఉంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

## ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌పై ఫిర్యాదు

# నెటిజన్ల విమర్శలతో వెనక్కి తగ్గిన హైదరాబాద్ పోలీసులు




హైదరాబాద్‌లో ఓ వాహనానికి ఉన్న ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌పై వచ్చిన ఫిర్యాదుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పందించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. సోషల్ మీడియాలో నెటిజన్లు తప్పుబట్టడంతో, పోలీసులు తమ మొదటి స్పందనను తొలగించి, తప్పును సరిదిద్దుకున్నారు. నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. వివరాల్లోకి వెళితే.. పంజాగుట్ట సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ఓ ఎలక్ట్రిక్ వాహనం ఫొటోను ఓ వ్యక్తి 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. ఆ వాహనం నంబర్ ప్లేట్‌పై అంకెలను ' (శ్రీ) అని కనిపించేలా స్టైలిష్‌గా మార్చారు. ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ, సదరు యూజర్ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులను ట్యాగ్ చేసి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులు.. "వాహనం వెనుక నుంచి ఫొటో తీయడం వల్ల ఉల్లంఘన స్పష్టంగా కనిపించడం లేదు. దయచేసి వాహనం ముందు వైపు ఫొటో పంపగలరు" అని రిప్లై ఇచ్చారు. పోలీసుల ఈ సమాధానంపై నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. ఫ్యాన్సీగా మార్చిన నంబర్ ప్లేటే ఉల్లంఘన అని, అది ఫొటోలో స్పష్టంగా కనిపిస్తున్నా ముందు వైపు ఫొటో ఎందుకని ప్రశ్నిస్తూ విమర్శలు గుప్పించారు.నెటిజన్ల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. తాము మొదట ఇచ్చిన సమాధానాన్ని డిలీట్ చేశారు. అనంతరం కొత్తగా మరో ప్రకటన విడుదల చేశారు. "ఉల్లంఘనను మా దృష్టికి తెచ్చినందుకు ధన్యవాదాలు. నంబర్ ప్లేట్‌పై అక్షరాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ముందు, వెనుక రెండు నంబర్ ప్లేట్లకూ నిబంధనలు వర్తిస్తాయి. వాహనం వివరాలు సేకరించాం. మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. వాహనాలకు ప్రభుత్వం నిర్దేశించిన 'హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు' (హెచ్ఎస్ఆర్‌పీ) మాత్రమే ఉపయోగించాలని ఈ సందర్భంగా పోలీసులు మరోసారి స్పష్టం చేశారు.

# ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్.. అనుమతి నిరాకరించిన పోలీసులు



మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈరోజు ఉదయం ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా, చివరి నిమిషంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ నుంచి నాలుగు రోజుల పాటు ఈ పాదయాత్ర జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈటల రాజేందర్ ఉదయాన్నే ఏదులాబాద్ చేరుకుని, స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు.పోలీసుల చర్యపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు తనకుందని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసి అనుమతి కోరినట్లు వెల్లడించారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇదే జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పార్లమెంటులో మాట్లాడారని ఈటల గుర్తుచేశారు. నాడు రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశంపైనే ఇప్పుడు తాను పాదయాత్ర చేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.పోలీసుల అనుమతి నిరాకరణ నేపథ్యంలో పాదయాత్ర ముందుకు సాగుతుందా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలో ఏదులాబాద్‌లో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

## అరుణాచల్ ఉద్రిక్తతలు.. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వెల్లువ!



అరుణాచల్ ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి భారత, చైనా సైనికుల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతోందన్న వార్తల నేపథ్యంలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వెల్లువెత్తుతోంది. భారత సైన్యానికి నష్టం వాటిల్లినట్లు, చైనా బలగాలు ముందుకు చొచ్చుకొచ్చినట్లు చిత్రీకరిస్తూ పలు నకిలీ వీడియోలు, పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ తప్పుడు ప్రచారాలను భారత సైన్యం, కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించాయి.అరుణాచల్‌లోని పలు ప్రాంతాల్లో జులై నుంచి ఇరు దేశాల సైనికుల మధ్య స్వల్ప ఘర్షణలు జరుగుతున్నాయని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ ఇటీవల అక్టోబర్ 22న ధ్రువీకరించారు. నిర్ణీత పెట్రోలింగ్ మార్గాల నుంచి చైనా బలగాలు పక్కకు జరగడం వల్లే సరిహద్దుల్లో అప్పుడప్పుడు ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయని, వీటిని పరిష్కరించుకోవడానికి ఇరు దేశాల మధ్య వ్యవస్థలు ఉన్నాయని విదేశాంగ శాఖ కూడా పేర్కొంది.ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని, కొన్ని తప్పుడు వీడియోలు, పోస్టులు వైరల్ అవుతున్నాయి. లెఫ్టినెంట్ జనరల్ గిరీశ్ కాలియాకు సంబంధించి డిజిటల్‌గా మార్పులు చేసిన ఒక వీడియోను ప్రచారంలో పెట్టారు. ఇందులో ఆయన అసఫిలా, లాంగ్జు వంటి ప్రాంతాలు చైనా నియంత్రణలో ఉన్నాయని చెప్పినట్లు చూపించారు. అయితే, ఇది 2023లో జమ్మూకశ్మీర్‌లోని ఆపరేషన్లకు సంబంధించిన వీడియో అని, దాన్ని మార్ఫింగ్ చేశారని ఆర్మీ స్పష్టం చేసింది.అదేవిధంగా, కర్ణాటకలో జరిగిన ఓ కౌంటర్-టెర్రరిజం డ్రిల్ వీడియోను చూపిస్తూ, అరుణాచల్‌లో భారత సైనికులను చైనా దళాలు తనిఖీ చేస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం చేశారు. సిక్కింలోని నాథూ లా పాస్ వద్ద అధికారికంగా వెళ్తున్న వాణిజ్య వాహనాల ఫుటేజీని చైనా చొరబాటుగా చిత్రీకరించారు. భారత సైన్యం అధికారిక ఫ్యాక్ట్-చెక్ విభాగం, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ తప్పుడు ప్రచారాలను ఖండించాయి.ఈ పోస్టులలో కొన్ని పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఖాతాల నుంచి వస్తున్నాయని ఆర్మీ ఫ్యాక్ట్-చెక్ యూనిట్ గుర్తించింది. పాత వీడియోలకు తప్పుడు క్యాప్షన్లు జోడించడం, ఏఐ సాయంతో మార్పులు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో, సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి సమాచారాన్నైనా షేర్ చేసే ముందు దాని వాస్తవికతను సరిచూసుకోవాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజా ప్రయోజన ప్రచారానికి డబ్బు తీసుకుంటారా..



ప్రజా ప్రయోజన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బాలీవుడ్ ప్రముఖులు భారీ మొత్తంలో పారితోషికం డిమాండ్ చేయడంపై బాంబే హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సామాజిక బాధ్యతగా భావించి ఇటువంటి ప్రచార కార్యక్రమాల్లో ఉచితంగా పాల్గొనాలని, లేనిపక్షంలో వారిని సంప్రదించాల్సిన అవసరమే లేదని న్యాయస్థానం ఘాటుగా వ్యాఖ్యానించింది.ముంబైలో వాయు, ధ్వని కాలుష్యంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "ప్రజలకు మేలు చేకూర్చే కార్యక్రమాలకు సైతం సెలబ్రిటీలు నగదు ఎందుకు డిమాండ్ చేయాలి ప్రజాధనాన్ని ఇటువంటి పారితోషికాల కోసం వృథా చేయకూడదు" అని కోర్టు స్పష్టం చేసింది. నగరం నుంచి ఎంతో లబ్ధి పొందుతున్న నటీనటులు, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉందని ఈ సందర్భంగా హితవు పలికింది.ఉచితంగా సేవలందించేందుకు ఇష్టపడని బాలీవుడ్ తారల కంటే, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే మరాఠీ నటులను సంప్రదించడం ఉత్తమమని కోర్టు సూచించింది. ముంబై పోలీసుల 'ఉమంగ్' వంటి కార్యక్రమాలకు సమయం కేటాయించే తారలు, ప్రజా సంక్షేమం కోసం ఒక 15 నిమిషాల సమయాన్ని ఉచితంగా కేటాయించలేరా అని న్యాయస్థానం నిలదీసింది. కాలుష్యం వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అందుకోసం ప్రభుత్వ ఖజానాపై భారం మోపడం సరికాదని ఈ సందర్భంగా అభిప్రాయపడింది.



## రోమియో జూలియట్' మూవీ రొమాంటిక్ యాక్షన్ పోస్టర్

హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న 'రోమియో జూలియట్' సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భార్గవ్ మాచర్ల రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, నవరస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు.

దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'రోమియో జూలియట్' నవంబర్ 13న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ రొమాన్స్, యాక్షన్ అంశాల కలయికతో ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో హర్షిత్ సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో గన్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. విశాఖ ధిమాన్ ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా కనిపిస్తున్నారు. చుట్టూ ముళ్ల తీగలు, ఎర్ర గులాబీలు, గాలిలో ఎగురుతున్న పూలరేకులు కనిపిస్తున్నాయి. బుల్లెట్లు పోస్టర్‌కు యాక్షన్ ఫీల్‌ను తీసుకొస్తే, గులాబీలు, ఎరుపు రంగు రొమాంటిక్ కోణాన్ని హైలైట్ చేస్తున్నాయి.

ఇప్పటికే రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేసిన ఈ సినిమా 'స్టోరీ రివీల్' గ్లింప్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ట్యుయేషన్‌షిప్స్, క్యాజువల్ రిలేషన్‌షిప్స్, బ్రేకప్స్, యువ జంటల మధ్య మారుతున్న సంబంధాలను 'రోమియో జూలియట్' ప్రజెంట్ చేయనుంది. నేటి యువత తమ ప్రేమ సంబంధాల్లో ఎదుర్కొంటున్న అనుభవాలు, ఆలోచనలకు అద్దం పట్టే కథతో జెన్-జెడ్ ప్రేక్షకులని అలరించేలా వుంటుంది.

ఈ సినిమాలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాగతి కథను అందించగా, గోపీసుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్ . కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైనర్స్.

నటీనటులు: హర్షిత్, విశాఖ ధిమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్



## రియాలిటీ' మూవీ నుంచి వీడియో సాంగ్ 'భజ గోవిందం' రిలీజ్

ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో నిత్యజీవితంలోని సహజమైన భావోద్వేగాలను, మన చుట్టూ ఉండే చిన్న చిన్న ఆనందాలను అందంగా ప్రజెంట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'క', 'కె-రాంప్' చిత్రాల విజయాలతో జోరుమీదున్న ఆయన, ఈ సినిమాకు హీరోగా నటించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే అందించి దర్శకత్వం కూడా వహిస్తున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి నిర్మిస్తుండగా, సురేష్ యెర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ సినిమా సంగీత ప్రయాణాన్ని ప్రారంభిస్తూ తొలి పాట 'భజ గోవిందం' ఫుల్ వీడియోను విడుదల చేశారు. గతంలో విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించగా, ఈ పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. 'రియాలిటీ' జీవితానికి ఆంథమ్‌లా నిలిచే ఈ పాట, జీవితంలోని చిన్న చిన్న విషయాల్లోనే ఆనందాన్ని వెతుక్కోవాలనే సినిమా ప్రధాన సందేశాన్ని అందంగా ఆవిష్కరిస్తోంది. భీమ్స్ సిసిరోలియో ప్రశాంతమైన, భక్తిభావంతో కూడిన మెలోడీని స్వరపరిచారు. సనారే అందించిన అర్థవంతమైన సాహిత్యం మన దగ్గర ఉన్నదానితో సంతృప్తిగా ఉండటం, మనం చేసే పనిని ప్రేమించడం, స్వయంగా ఎదగడం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. జీవితంలోని బాధ్యతల మధ్య మన కోసం మనం కొంత సమయాన్ని కేటాయించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఈ పాట గుర్తుచేస్తోంది. వైకోమ్ విజయలక్ష్మి వాయిస్ పాటకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించింది. సంగీతానికి తగ్గట్టుగా రూపొందించిన విజువల్స్‌లో పల్లెటూరి జీవితంలోని అందం కనిపిస్తుంది. కిరణ్ అబ్బవరం హోటల్ నడుపుతూ, స్నేహితులు, కుటుంబ సభ్యులతో విలువైన క్షణాలను ఆస్వాదించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఆయన సహజమైన నటన, హావభావాలు రోజువారీ జీవితంలోని చిన్న చిన్న సంఘటనలకు ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి. ప్రతి సన్నివేశం నిజ జీవితానికి దగ్గరగా, మనసుకు హత్తుకునేలా ఉంది. ఆకట్టుకునే సంగీతం, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలతో 'భజ గోవిందం' 'రియాలిటీ' సినిమాకు తగిన ఆంథమ్‌గా నిలుస్తోంది.

## జడి సినిమా గ్లింప్స్ విడుదల..

ఒడియాలో ఘన విజయం సాధించిన 'జడి  చిత్రాన్ని మెగా ప్రొడక్షన్స్ అధినేత ఉడుగుల అశ్విని కుమార్ గౌడ్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీయాన్ష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాజల్ రే నిర్మించిన ఈ చిత్రానికి దిబ్య జ్యోతి ఉదయ సింగ్ రచన, దర్శకత్వం వహించారు. సైలేంద్ర సమంతరాయ్, ప్రియంబద స్వైన్, ఆకాశ్ హోతా ప్రధాన పాత్రల్లో నటించగా.. సుశాంత్ దాస్ మహాపాత్ర, రబి మిశ్రా, బాలకృష్ణ నాయక్, కృష్ణ రౌత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం కామెడీ క్రైమ్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా తెలుగు ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. ఈ కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. కాలేజీ యువకుల మధ్య స్నేహం, అనుబంధాలతో ప్రారంభమై.. ప్రేమకథగా మారుతూ, స్నేహితుల మధ్య తలెత్తే విభేదాలు, సంఘర్షణలను ఆసక్తికరంగా పరిచయం చేస్తుంది. ప్రేమకథకు మించి జీవితంలోని విభిన్న భావోద్వేగాలు, బంధాలను ఈ చిత్రం ఆవిష్కరించనుంది.






## 'జో జో' కాషన్ 2 సినిమా ఇంట్రెస్టింగ్ వీడియో రిలీజ్

హీరో, హీరోయిన్‌ని ప్రేమిస్తానంటాడు.. దానికి బదులుగా"పడుచు పిల్ల కానొస్తే... ఓ నాలుగు దినాలు వెనక పడి... పని కానిచ్చుకొని... పారిపోయే టైపా? ఇష్టపడిన పిల్లని దాని బాధ్యతలతో సహా పెళ్ళి చేసుకొని దాన్ని జీవితాంతం మోసెంత గుండకాయ ఉన్న మొగోడి టైపా అని" ఆ పిల్ల ప్రశ్నిస్తాది .. దానికి హీరో బదులిస్తూ.. "సత్య ప్రమాణికంగా చెబుతున్నా ఒకతూరి మాట ఇచ్చినానంటే మడమ తిప్పని వంశం మాది... బాలయ్య బాబు టైపు" అని హీరో గడుసుగా సమాధానం ఇస్తాడు.  హీరోయిన్ మరి హీరోని ప్రేమిస్తాదా! అని తెలియాలంటే మాత్రం 'జో జో' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. కృష్ణ కమల్ , మహి హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న రూరల్ కామెడీ డ్రామా 'జో జో'. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రముఖ దర్శకుడు దేవకట్టా సమర్పణలో కిరణ్ జయ్ కుమార్ దర్శకుడిగా రూపొందుతోంది. విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040